విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 29 నవంబరు 2024 | 8 పేజీలు

రైతులకు అండగా ఉంటాం..

మంత్రి నాదెండ్ల భరోసా

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : రైతులకు కనీస మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుం టుందని, రైతు నుంచి ప్రతి గింజ కొనుగోలు చేసి కూటమి ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని పౌరసర ఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా ఆయన పామర్రు నియోజకవర్గంలో శాసన సభ్యులు వర్ల కుమార్ రాజాతో కలిసి కనుమూరు, కొండాయపాలెం, అడ్డాద గ్రామాల్లో గురువారం పర్యటించారు. రైతులతో మాట్లాడి ధాన్యం రాసులను పరిశీలించారు. రైతుల ఇబ్బందులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఎంటియు 1262 వరి రకం పంటను మిల్లర్లు తీసుకోవడం లేదని కొంతమంది రైతులు మంత్రి దృష్టికి తీసుకు రాగా ప్రభుత్వం తప్పనిసరిగా ఆ రకం ధాన్యాన్ని సైతం మిగతా 2 లో

చట్టసభల్లో కమ్యూనిస్టులు లేని లోటు

ప్రజలు తెలుసుకోవాలి

చాగంటిపాటి సంస్మరణ సభలో వక్తలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగించేది కేవలం కమ్యూనిస్టులేనని, కానీ అసెంబ్లీ పార్లమెం ట్‌ల్లో ప్రశ్నించే గొంతుకలు లేని విషయం ఇప్ప టికైనా ప్రజలు తెలుసుకోవాలని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఇటీవల మరణించిన సీపీఐ సీని యర్ నాయకులు చాగంటిపాటి రామ చంద్ర రావు సంస్మరణ సభ గురువారం స్థానిక అజయ్ నగర్ కాలనీలోని షాధిఖానాలో జరిగింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్ మాట్లా డుతూ పదవుల కోసం రోజుకొక్క రాజకీయ పార్టీలోకి మారిపోతున్న కాలంలో ఆటంకాలు ఎదురైనా కమ్యూనిస్టు విలువలకు చాగంటిపాటి నిలబడి పార్టీ కోసం కడవ రకు తన వంతు కృషి చేశారని కొనియాడారు. జిల్లాలో వెనుకబడిన వర్గాల కోసం వారి హక్కుల కోసం పోరాటాలు సాగించిన ఘనత కంకిపాడు నియోజక వర్గ కమ్యూనిస్టు పార్టీదని, 1986లో రజక వృత్తిదా రుల రాష్ట్ర మహాసభలు జరిగినపుడు చాగంటి పాటి తన వంతు బాధ్యత నిర్వహించారని గుర్తు చేశారు. సామాజిక వెనుకబాటు తనం పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడిన ఘనత ఆయ నదే అని, ఆయన అకాల మరణం తీరనిలోటని అన్నారు. సీపీఐ ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల కార్య దర్శులు దోనేపూడి శంకర్, టి.తాతయ్య మాట్లా డుతూ కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నా లేకు న్నా నేడు పెరుగుతున్న విద్యుత్ చార్జీలు నిరస నగా, పేదల ఇళ్ల స్థలాల సాధన కోసం పోరా టాలు చేస్తున్న ఘనత ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర పాలకులు కార్పొరేట్ మిగతా 2 లో

సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ

పటిష్టంగా నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీ పట్నం : జిల్లాలో సాగునీటి సంఘాలకు ఎన్నికల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పటిష్టవంతంగా నిర్వహించాలని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశిం చారు. రాష్ట్ర జల వనరుల శాఖ కార్యదర్శి సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లతో సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లాలోని ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఇరిగేషన్ ఏఈలతో గురువారం కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 204 సాగునీటి సంఘాలు, 27 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 2318 టెరిటోరియల్ కాన్స్టిట్యూఎన్సీస్, ఒక ప్రాజెక్టు కమిటీ ఉన్నాయని, వీటికి ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు ఓటర్ల జాబితా ఫైనలైజ్ చేసి ఒకటి రెండు కాపీలు ఎన్నికలు నిర్వహించే వెన్యూ వద్ద సిద్ధంగా ఉంచాలని, వెన్యూలు ఫైనలైజ్ చేయాలని, ఒక్కో సాగునీటి సంఘం పరిధిలో ఉన్న టెరిటోరియల్ కాన్స్టిట్యూఎన్సీలకు కలిపి ఒకే వెన్యూ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ కె. చంద్రశేఖర రావు, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీదేవి, జలవనరుల శాఖ ఈఈ కె. బాబు పాల్గొన్నారు.

8న యువ కళాకారులకు పాటలు-ఏకపాత్రాభినయ పోటీలు

ఇప్టా జాతీయ కార్యదర్శి గని

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సీపీఐ శత వార్షికోత్సవాలను పురస్క రించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిసెం బర్ 8న గుంటూరు మల్లయ్య లింగం భవన్‌లో యువ కళాకా రులకు పాటలు-ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహించనున్నట్లు ఇప్టా జాతీయ కార్యదర్శి గని ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి పాటల పోటీలు, మధ్యా హ్నం 2 గంటల నుంచి ఏకపాత్రాభినయ పోటీలు జరుగుతాయని, 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల లోపు ఉమ్మడి గుంటూ రు జిల్లాకు చెందిన యువత పాల్గొనవచ్చని తెలిపారు. పాటల విభాగంలో దేశభక్తి, అభ్యుదయ, జానపద గీతాలు, ఏకపాత్రాభి నయ విభాగంలో సామాజిక స్పృహతో కూడిన మిగతా 2 లో

మహిళోద్ధరణకు పూలే కృషి

గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు కలె క్టరేట్ : ఆనాటి సమా జంలో అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిభా పూలే అని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కొనియాడారు. ఆయన 134 వర్ధంతి సందర్భంగా స్థానిక హిందు కళాశాల సెంటరులోని మున్సి పల్ ట్రావెలర్ బంగ్లా ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి కలెక్టర్, జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణ రావు, చంద్రగిరి ఏసురత్నం, శాసనసభ్యులు ఎండీ నసీర్ అహ్మద్, గల్లా మాధవి, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి గురువారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిభా పూలే మహిళా విద్య కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, 1848లోనే ఆయన తన సతీమణి మిగతా 2 లో

జీజీహెచ్‌లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలి 3లో

ప్రజలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చాలి: మాల్యాద్రి 4లో

పట్టణ సమస్యలపై పోరాడుతున్న సీపీఐ 5లో

ట్రూ అప్ చార్జీలు, స్మార్ట్ మీటర్ల ఆలోచనను

ప్రభుత్వం విరమించుకోవాలి

పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర - వినుకొండ : విద్యుత్తు వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగిం చాలని, కరెంటు ట్రూ అప్ చార్జీలను పెంచాలనే నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ డిమాండ్ చేశారు. వినుకొండ పట్టణంలోని శివయ్య భవన్‌లో గురు వారం జరిగిన వామపక్ష ప్రజాసంఘాల సంయుక్త సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లా డుతూ. గత వైసీపీ ప్రభుత్వం కరెంటు చార్జీలను పెంచి, స్మార్ట్ మీటర్లు బిగించాలనే ప్రయత్నం చేసి నపుడు వాటిని వ్యతిరేకిస్తూ ఆనాడు టీడీపీ వామ పక్షాలతో కలిసి జగన్మోహన్ రెడ్డిని ఆ ప్రభుత్వాన్ని విమర్శించారని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు మేము అధికారం లోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్లు ఎత్తివేస్తామని, కరెంటు చార్జీలు పెంచబోమని ప్రజలకు అనాడు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి మరలా కరెంటు ట్రూ అప్ చార్జీలు 18 వేల కోట్ల రూపాయలు పెంచాలనే ఆలోచన చేయడం రాష్ట్ర ప్రజలపై పెను భారం వేయడమేనని అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించి ఆనాటి అంబానీ జగన్మోహన్ రెడ్డిల అక్రమ సంబం ధంతో ఏర్పడిన స్మార్ట్ మీటర్లను మిగతా 2 లో

విలేకరులు కావలెను

ఎన్టీఆర్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో విలేకరులుగా పని చేయుటకు అభ్యర్థులు కావలెను. కనీస విద్యార్హత ఇంటర్. స్థానిక పరిస్థితులపై కనీసం అవగాహన కలిగి ఉండాలి. తెలుగు భాషలో ప్రావీణ్యం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం, మైలవరం, రెడ్డిగూడెం

సంప్రదించండి..

విశాలాంధ్ర దినపత్రిక

విశాలాంధ్ర ప్రధాన కార్యాలయం, చంద్రంబిల్డింగ్స్, చుట్టుగుంట, విజయవాడ - 520004.

ఫోన్ :8886782790, e-mail: visalvja@gmail.com

రైతులకు అండగా ఉంటాం..

మొదటి పేజీ తరువాయి

కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన పడనవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. రైతులకు ఎలాంటి సమస్య ఉన్నా తనను ఫోన్లో నేరుగా సంప్రదించవచ్చని, తలెత్తిన సమస్యను అధికార యంత్రాంగంతో వెంటనే పరిష్కరింప చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సంస్కరణలను తీసుకొచ్చిందని, జిల్లా వ్యాప్తంగా రైతుకు నచ్చిన మిల్లుకు తమ ధాన్యం అమ్ముకోవచ్చన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా గతంలో ఉన్న 17 తేమ శాతం నిబంధనను కొంత సడలించామని, కేవలం ఐదు కేజీల తరుగుతో 24 శాతం వరకు తేమ శాతం వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా ముందుకు తీసుకు వెళుతున్నామని, 24 గంటల లోపే రైతులకు ధాన్యం నగదు వారి ఖాతాలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ఇవ్వకపోతే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే అట్టి మిల్లులను మూసివేస్తామని మిల్లర్లను మంత్రి హెచ్చరించారు. దళారులకు పంటను అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యక్తుల ద్వారా ధాన్యాన్ని విక్రయించుకుని మద్దతు ధర పొందాలని మంత్రి సూచించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ ఎన్. పద్మావతి, ఉయ్యూరు ఆర్డీఓ బిఎస్ హేలా షారోన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి వి. పార్వతి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ సృజన, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో కమ్యూనిస్టులు లేని లోటు తెలుసుకోవాలి

వర్గాలు, అంబానీ, అదాని కోసం ప్రజల్ని తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘం అధ్యక్షులు వెలగపూడి ఆజాద్ మాట్లాడుతూ ప్రజల మధ్య కులం మతం పేరుతో పాలక భాజపా నాయకులు విద్వేషాలు పెంచుతూ ఉన్నారని ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని, కమ్యూనిస్టు పార్టీకి మరల పూర్వ వైభవం రావాలని ఆకాంక్షించారు. సభలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్.పిచ్చయ్య అమరులను స్మరిస్తూ విప్లవ గీతాలు ఆలపించారు. నియోజక వర్గ కార్యదర్శి మున్నంగి నరసింహారావు, వి.బాలస్వామి, మిక్కిలినేని రాధాకృష్ణ, యలమంచిలి వెంకటేశ్వరరావు, మోతుకూరి అరుణకుమార్, గాలంకి వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

8న యువ కళాకారులకు పోటీలు

పోటీలు ఉంటాయని వెల్లడించారు. పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.3 వేలు, రెండవ బహుమతి రూ.2 వేలు, మూడవ బహుమతి రూ.1000లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం అందజేయనున్నట్లు వివరించారు. కళలు, సాహిత్యం పట్ల అభిరుచి ఉన్న యువతరాన్ని ప్రోత్సహించేందుకు నిర్వహించే ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారిని 2024 డిసెంబర్ 16, 17 తేదీలలో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని చెప్పారు. వివరాలకు గని-94414 52819, ఆరేటి రామారావు-94917 94056 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

మహిళోద్ధరణకు పూలే కృషి

సావిత్రిబాయి పూలే కుటుంబంలోని మహిళలను విద్యావంతులను చేయ టంతో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను ప్రారంభించా రన్నారు. మహిళా విద్య కోసం ఆనాడు మహాత్మ జ్యోతిభా పూలే చేసిన కృషి వలనే నేడు మహిళలకు విద్యా హక్కు కల్పించటం జరిగిందని, దీనికి మహాత్మ జ్యోతిభా పూలే దంపతులకు మహిళలందరూ రుణపడి ఉండాల న్నారు. ఆ మహనీయుని ఆశయాల స్ఫూర్తితో నేటి సమాజంలో యువత ముందుకు వెళ్లాలన్నారు. నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసరావు, బీసీ సంఘాల నాయకులు పాల్గొని పూలే విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

ట్రూ అప్ చార్జీలు, స్మార్ట్ మీటర్ల ఆలోచనను విరమించుకోవాలి

ఆనాడు వ్యతిరేకించిన టీడీపీ ఈనాడు మరల స్మార్ట్ మీటర్లను బిగించాలనుకోవడం ప్రజలను నమ్మించి మోసం చేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వం మరో అక్రమ సంబంధానికి ఒడిగట్టి గౌతమ్ అదాని కంపెనీల నుండి సోలార్ ఎనర్జీని ఒక యూనిట్ రూ.2.49 పైసలకు కొనుగోలు చేసిందని ఆనాడు సోలార్ ఎనర్జీని గుజరాత్ ప్రభుత్వం ఒక యూనిట్ రూ.1.99 పైసలకే కొనుగోలు చేసిందన్నారు. ఆనాడు గౌతమ్ అదానీ నుండి రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు 1750 కోట్ల రూపాయలు లంచాలు ఇచ్చామని అదానీ కంపెనీ పెద్దలు చెప్పారని ఆ విధమైన రిపోర్టుతో అమెరికాలో కూడా ఎఫ్ఐఆర్ నమోదయిందని ఆయన తెలిపారు. ప్రభుత్వాన్ని కాపాడవలసిన పెద్దలు ఈ విధంగా ప్రజల, ప్రభుత్వ సొమ్మును దిగమింగటం ఏంటని ఆయన ప్రశ్నించారు. కేంద్రం వెంటనే అదాని, జగన్‌లపై సోలార్ ఎనర్జీ ఒప్పందాలపై సీబీఐ, ఈడి దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ చార్జీలను పెంచి స్మార్ట్ మీటర్లు బిగించాలని ప్రయత్నిస్తే అన్ని వామపక్షాలు, ప్రజా సంఘాలతో పోరాట కార్యక్రమాలు రూపొందించి కరెంటు చార్జీలు తగ్గించే వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, ఆ పార్టీ నాయకులు బూదాల చిన్న, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఎ.పవన్ కుమార్, ఎమ్మార్పీఎస్ నేత రెడ్డి బోయిన ప్రసన్నకుమార్ చిన్న, ప్రజా సంఘాల నాయకుడు ఆర్యే నాయుడు, సీపీఎం రైతు సంఘం నాయకుడు ముని వెంకటేశ్వర్లు, సీపీఐ ఎమ్మెల్ లిబరేషన్ పట్టణ లీడర్ ఫిరోజ్, ఏఐటీయూసీ నాయకులు షేక్ కిషోర్, చిన్న, ధూపాటి మార్కు, షేక్ మస్తాన్, కొప్పరపు మల్లికార్జునరావు, మహిళా నాయకులు వెంకటేశ్వరమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

విశాలాంధ్ర-పెదనందిపాడు: మండల పరిధిలోని వరగాని గ్రామంలో చెక్ పోస్ట్ వద్ద ద్విచక్ర వాహనాన్ని పత్తి విత్తనాల లారీ ఢీకొని వరగాని గ్రామానికి చెందిన తూమాటి శ్యాంసన్(63), దేవరపల్లి జాన్(12) అనే ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరారీలో ఉన్న డ్రైవర్‌ను ఇన్చార్జి ఎస్సై ఏకనాథ్ వృధ్వి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

విద్యావ్యాప్తికి పూలే కృషి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేశంలో అసమానతలను రూపుమాపి విద్యావ్యాప్తికి కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. స్థానిక అరండల్‌పేటలో ఉన్న భీమ్ భారత్ రాష్ట్ర కార్యాలయంలో పాగళ్ళ ప్రకాష్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయపు స్థితిగతులు గురించి అధ్యయనం చేసిన వ్యక్తి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమానికి భీమ్ భారత్ మహిళా నాయకురాలు రావినూతల కమల కుమారి అధ్యక్ష వహించారు. చాట్ల దేనిస్ రాయ్, సాధు మాల్యాద్రి, కైలా జయసుధ, కోటేశ్వ రావు, సిఖ సురేష్, నల్లపు నీలాంబరం, శార్వాక పాల్గొన్నారు.

పూలే చరిత్రను అధ్యయనం చేయాలి: రామకృష్ణ

విశాలాంధ్ర-అమరావతి : వెనకబడిన ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పరితపిస్తూ నిమ్న జాతుల సామాజిక వర్గాల చైతన్య కోసం విప్లవాత్మకమైన సామాజిక మార్పు తెచ్చిన మహాత్మ జ్యోతిరావు పూలే చరిత్రను నేటి యువ తరం అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి భైరాపట్నం రామకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రమైన అమరావతిలోని ప్రజానాట్య మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి సిహెచ్ ఉదయ శేఖర్ అధ్యక్షత వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ బ్రాహ్మణ ఆధిపత్య పోరును వ్యతిరేకిస్తూనే నిమ్న జాతి ప్రజల కోసం నిరంతరం పరితపించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. సమాజం సమూలంగా మారాలని అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. కార్యక్రమంలో బి.వేదాంతం, ముని, మంత్రాలు, ఏసు, యుగంధర్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సామాజిక విప్లవకారులు పూలే

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతిని పురస్కరించు కొని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ మహాత్మా అని బిరుదు కల్గిన ఏకైక వ్యక్తి జ్యోతీ రావు పూలే అని అన్నారు. విద్య ద్వారానే సామాజిక ప్రగతి అని నమ్మిన వ్యక్తి వారి సతీమణి సావిత్రి భాయి పూలే కు విద్య నేర్పించి భారత దేశంలో మొట్ట మొదటి బాలికా పాఠశాల స్థాపించి స్త్రీ విద్యను ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, ప్రాంతీయ కార్యాలయం: డి.నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్డు, ఎస్బీఐ ఎదుట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008.

అనుబంధం-4-ఎ [(నిబంధనల 8(6) చూడుము)] ఇ-వేలం మరియు విక్రయం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-4-ఎ), (నిబంధన 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") కింద 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015 వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (హెచ్‌హెచ్‌ఎఫ్)కి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. బకాయిలు మొత్తం రూ. 11,65,759లను రాబట్టుకునేందుకు హెచ్‌హెచ్‌ఎఫ్ అధీకృత అధికారి ("ఏఓ") **"ఎచ్చట ఉన్నది ఉన్నట్లు & ఏముంటే అది ప్రాతిపదికపై"** విక్రయించే హక్కుతో చట్టంలోని 13(12) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం స్వాధీనం చేసుకున్న ఈ కింద పేర్కొన్న రుణ ఖాతా ల్లో హామీగా పెట్టబడిన ఆస్తి/లను విక్రయించెదరు. దిగువ సంతకందారు వెబ్‌సైట్: **www.bankeauctions.com**లో ఏర్పాటు చేసిన ఇ-వేలం వేదిక ద్వారా విక్రయాన్ని నిర్వహించెదరు.

వ. నం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	స్వాధీనత తేదీ	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ చేసే తేదీ
1.	1) శ్రీమతి అంజలి బాయ్ భూక్యా, భర్త శ్రీ రామచంద్ర నాయక్ భూక్యా, 2. శ్రీ రామచంద్రనాయక్ భూక్యా, ఆర్/ఓ. డోర్ నం.1-131, ఎలిమెంటరీ స్కూల్ దగ్గర, తుమ్మలూరు గ్రామం కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522304. రుణఖాతా సంఖ్య: **AP/GNT/GNTR/A000000179.**	15/05/2024 రూ. 10,07,606.	25-10-2024	రూ.15,33,561	20-12-2024 ఉ.11.00 నుంచి 14.00 గం.
		బిడ్ పెంపుదల మొత్తం:10,000/-	27/11/2024 నాటికి మొత్తం బకాయి రూ.11,65,759.	డిపాజిట్ చేయు ధరావత్తు సొమ్ము (ఇఎండి) రూ.1,53,356	ఇఎండి చివరి తేదీ 30-12-2024 సా.5 గం.వరకు
					ఇ-వేలం తేదీ/సమయం 31-12-2024 ఉ.11.00 నుంచి 13.00 గం.

స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: గుంటూరు జిల్లా, కొల్లిపర ఉపజిల్లా., కొల్లిపర మండలం, తూములూరుగ్రామ పంచాయతీ ప్రాంతం, తూములూరు గ్రామం, సర్వే నెం. 31/7, బ్లాక్ నెం.1, డోర్ నెం. 1-33, అసెస్‌మెంట్ నెం. 133, ఆర్‌సిసి డాబా ఇంటితో 484 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం.

సరిహద్దులు: తూర్పు: స్థలం భూక్యా జ్యోతి బాయికి చెందినది, పశ్చిమం: స్థలం భూక్యా బగ్గీ నాయక్‌కు చెందినది, ఉత్తరం: పంచాయితీ బజార్, దక్షిణం: అరుమళ్ల శివ రామి రెడ్డికి చెందిన స్థలం. పై సరిహద్దుల పరిధిలో డాబా ఇంటితో 484 చదరపు గజాలు లేదా 404.67 చదరపు మీటర్ల స్థలం. రిజిస్టర్డ్ గిఫ్ట్‌డీడ్ నం.2280/2022, తేదీ: 14.12.2022, ఎస్ఆర్ఓ కొల్లిపర.

చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట కర్నూలులో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టీజీఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎక్కౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎక్కౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎక్కౌంట్ నెం:-హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ **HHFLTDAPGNTGNTRA179,** ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.

ఆన్‌లైన్ ఇ-వేలం విక్రయానికి సంబంధించిన నిబంధనలు షరతులు: 1. ఆస్తి "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు & ఏదైతో ఉందో అది & రికోర్స్ బేసిస్ లేని ప్రాతిపదికపై" విక్రయించబడును. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది. **2.** ఆస్తి / ఆస్తుల వివరాలు (అనగా. ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పుడు స్టేట్‌మెంట్ లేదా విస్మరించడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ జవాబుదారీగా కాదు. వాస్తవంగా ఉన్న విస్తీర్ణం& కొలతలు భిన్నంగా ఉండవచ్చు. **3.** సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా జారీ చేయబడిన ఇ-వేలం విక్రయ నోటీసు.. సాధారణ ప్రజానీకానికి బిడ్‌లను సమర్పించమని కోరుతూ ఆహ్వానం. ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు పరిగణించబడదు. సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద దస్తావేజుల నకళ్లను పరిశీలించాలని, బిడ్‌లను సమర్పించే ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి / ఆస్తులు మరియు క్లెయిమ్‌లు / ఆస్తిపై ప్రభావం చూపే బకాయిల ప్రస్తుత స్థితి గురించి స్వతంత్ర విచారణలు / తగిన శ్రద్ధ వహించాలని ఆసక్తిగల బిడ్డర్లకు సూచించడమైనది. **4.** వేలం/బిడ్డింగ్ **https://www.bankeauctions.com** వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే ఉంటుంది లేదా వేలం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ ప్రొవైడర్ **M/sC1 IndiaPrivate Limited**, వారు ఇ-వేలం ప్లాట్‌ఫాం ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసి, సమన్వయం చేస్తారు. **5.** బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సొంత సిస్టమ్ స్తంభించడం, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. **6.** ఇ-వేలం వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం ఉద్దేశిత బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం-68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదించు నం. 7291981124, 25 26), సహాయ ఇ-మెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222. ఇ-మెయిల్: andhra@c1india.comను సంప్రదించవచ్చును. **7.** ఇ-వేలం విక్రయంలో పాల్గొనే బిడ్డర్లు ముందుగా https://www.bankeauctions.com లో తమ పేరును నమోదు చేసుకుని వినియోగదారు ఐడీ,పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుంచి పాస్‌వర్డ్‌ను స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించడమైనది. **8.** ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధర లో 10శాతం (పైన పేర్కొన్నది) ఉండే రీఫండ్ చేయదగిన ఎర్నెస్ట్ మనీడిపాజిట్ (ఇఎండి)ని డిపాజిట్ (పైన పేర్కొన్నది) చేయాలి. డిమాండ్‌డ్రాఫ్ట్/నెఫ్ట్/ఆర్టీజీఎస్ ద్వారా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట 30-12-2024 వరకు లేదా అంతకు ముందుగా చెల్లించాలి. **9.** ఉద్దేశించిన బిడ్డర్లు సీలు వేసిన కవర్‌లో ఇఎండి కోసం తీసిన డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సరిగా పూర్తి బిడ్ ఫారం (https://www.bankeauctions.com లో అందుబాటులో ఉన్న ఫార్మాట్)ను అధీకృత అధికారి హెచ్‌హెచ్‌ఎఫ్ రీజినల్ ఆఫీస్, డోర్ నం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్‌కాలనీ మెయిన్‌రోడ్, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008కు 30-12-2024 సాయంత్రం 05:00 గంటల వరకు పంపవచ్చును. సీలు వేసిన కవర్‌పై "పైన పేర్కొన్నట్లుగా ఆస్తి కొరకు రుణ ఖాతా సంఖ్యలో ఇ-వేలం వేలంలో పాల్గొనడానికి బిడ్" అని రాయవలెను. **10.** ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనేందుకు సర్వీస్ ప్రొవైడర్ M/SC1India Pvt Ltd కి ఆ బిడ్డర్‌లను మాత్రమే అనుమతించడానికి ఇఎండితో బిడ్‌ల సమర్పణ చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్‌ల (పైన పేర్కొన్న రిజర్వు ధర కంటే ఎక్కువ ధరను కోట్ చేసి, సెక్యూర్డ్‌క్రెడిటార్‌కు పేర్కొన్న ఇఎండిని చెల్లించిన వారు) వివరాలను నిర్ధారిస్తారు. **11.** అర్హత పొందిన బిడ్డర్‌ల మధ్య అర్హత పొందిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి బిడ్డింగ్ ప్రారంభమవుతుంది. బిడ్డింగ్ ప్రక్రియలో ప్రతిసారీ "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. అనగా చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేస్తే ప్రతిసారీ ఇ-వేలం ముగింపు సమయం 10 నిమిషాలు స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. **12.** ఒకసారి వేసిన బిడ్‌లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డర్‌కు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి. **13.** ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడేందుకు తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారి ఎం.రామకృష్ణ మూర్తి (సిఎల్ఎం), ప్రాంతీయ కార్యాలయం నం. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - ఆఫీస్, డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా. విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-520008 మరియు సర్వీస్ ప్రొవైడర్‌కు ఇ-మెయిల్ ద్వారా ధృవీకరించాలి. **14.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున బిడ్ మొత్తంలో 25% (ఇఎండితో సహా) డిపాజిట్ చేయాలి మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి/పే ఆర్డర్/నెఫ్ట్/ఆర్టీజీఎస్/చెక్ ద్వారా చెల్లించాలి. **15.** విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలం అయినట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (ఇఎండీతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ అమ్మకానికి ఉంచబడుతుంది. **16.** విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం, బిడ్ మొత్తంలోని మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి రాతపూర్వకంగా మరింత సమయాన్ని మంజూరు చేయవచ్చు. **17.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టీడిఎస్ చెల్లించాలి (విక్రయానికి వచ్చిన ఆదాయంలో) మరియు అధీకృత అధికారికి టీడిఎస్ సర్టిఫికేట్‌ను సమర్పించాలి మరియు అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి సరిపోతుందని భావించి పొడిగించిన ఇతర సమయంలో ఇఎండి సర్దుబాటు చేయడం ద్వారా అమ్మకపు ధర మొత్తాన్ని (1% టీడీఎస్ తగ్గింపు తర్వాత) చెల్లించాలి. విఫలమైతే ధరావత్తు సొమ్ము డిపాజిట్ జప్తు చేయబడుతుంది. **18.** మున్సిపల్/పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) విక్రయ ధృవీకరణపత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధ బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడతాయి. **19.** మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, ఆపై అన్నిపన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా ఆథరైజ్డ్ ఆఫీసర్ ద్వారా సేల్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. **20.** రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. **21.** అధీకృత అధికారి ఏ కారణం చెప్పకుండానే ఈ-వేలం విక్రయ ప్రక్రియలను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. ఒకవేళ ఇ-వేలం విక్రయాల షెడ్యూల్‌ను షెడ్యూల్ చేసిన విక్రయ తేదీ నుండి 30 రోజులలోపు తదుపరి తేదీకి వాయిదా వేసినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. **22.** అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది, ప్రశ్నించడానికి వీలులేనిది. **23.** బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లందరూ ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండాలి. **24.** మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ ఎం.రామకృష్ణమూర్తి (మొబైల్ నెం. 9515154512)ని సంప్రదించవచ్చును. **25.** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, యొక్క నిబంధన 8(6)కు అనుగుణంగా పైన పేర్కొన్న తేదీ, సమయంలో వేలం విక్రయాన్ని నిర్వహించడం గురించి, రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారులకు ఈ ప్రచురణ 30 (ముప్పై) రోజులుగా నోటీసుగా భావించవలెను.

ప్రదేశము: విజయవాడ, తేదీ: **29-11-2024** | సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/జాగ్రత్తలు: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ వేయడాన్ని బిడ్డర్లు వారి సొంత శ్రద్ధతో నివారించుకోవాలి. బిడ్డర్‌కు సంబంధించి ఏదైనా లోపాలు/వైఫల్యం (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వంటివి ఉన్నట్లయితే హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/విద్యుత్ సరఫరా బ్యాకప్ వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఇంకా ఏమైనా చేసుకోవాలని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. తద్వారా వారు అటువంటి పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

గ్రామాల్లో బ్యాంకింగ్ సేవలు

విశాలాంధ్ర-దాచేపల్లి : సాంకేతిక పరిజ్ఞానంతో బ్యాంకింగ్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించినట్లు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి చెప్పారు. మండలంలోని కేసానపల్లిలో నెలకొల్పిన సీజీజీబీ బ్రాంచిని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు బ్రాంచి మేనేజర్ బెక్కం నిఖిల అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రమోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, రైతులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే కొత్తగా ఇక్కడ బ్రాంచి ని పెట్టినట్లు పేర్కొన్నారు. నరసరావుపేట రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా బ్రాంచి ఉద్యోగులు పాల్గొన్నారు.

పల్నాడు ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-దాచేపల్లి : పల్నాడు ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా గుర్రం శ్రీనివాసరావు ఎన్నిక య్యారు. వారంతా నారాయణపురంలోని సీపీఐ కళ్యాణ మండపంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. దీనిలో భాగంగానే దాచేపల్లి శాఖ అధ్యక్షునిగా యల్లబోయిన రామకోటయ్య, ఉపాధ్యక్షునిగా బొడ్డు నరసింహారావు, కార్యదర్శిగా గుర్రం నరసింహారావు, గౌరవాధ్యక్షులుగా నార్ల కాశయ్య, యూత్ అధ్యక్షుడుగా గుర్రం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షునిగా మేడబోయిన నరసింహారావు, పట్టణ అధ్యక్షుడుగా బొడ్డు సాయికుమార్‌తో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఓటు నమోదుపై అవగాహన

విశాలాంధ్ర-పెదనందిపాడు : భారత ఎన్నికల సంఘం నిర్వహించే క్రమబద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యం కార్యక్రమంలో భాగంగా గురువారం తహశీల్దార్ పి.శంకర్ బాబు స్థానిక పీఏఎస్ కళాశాలలో విద్యార్థులకు ఓటు నమోదు గురించి అవగాహన కల్పించారు. ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన, త్వరలో నిండపోతున్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం జనవరి 5వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. మంచి సమాజాన్ని నిర్మించుకోవడానికి ఓటు హక్కు ఒక బహుత్తర అవకాశం అని, ప్రతిఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండా లని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షేక్ కరిముల్లా, వైస్ ప్రిన్సిపాల్ ప్రతాప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పాతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-తాడికొండ : డిసెంబర్ 1న ఆదివారం సెలవు దినం కావడంతో ఈ నెల 30వ తేదీన శనివారం అన్ని రకాల పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ కె.సమతా వాణి గురువారం తెలిపారు. ఉదయం 6 గంటలకు అధికారులందరూ ఆయా సచివాలయాల వద్ద హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో మొత్తం 10,232 మంది లబ్ధిదారులకు రూ.4,29,93,500 పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత నెలలో పింఛను తీసుకోని వారు ఈ నెలలో రెండు నెలలకు కలిపి పింఛను పొందవచ్చని అన్నారు.

జ్యోతిరావు పూలేకు నివాళి

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, కొత్త వెంకట శివరావు, పి.భువనేశ్వరి, మర్రి లక్ష్మి పాల్గొన్నారు.

మహాత్మ పూలేకు ఘన నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : అంటరానితనానికి, కుల వ్యవస్థ నిర్మూలనకు, మహిళా అభ్యుదయానికి, అణగారిన వర్గాల విద్యా వ్యాప్తికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే అని ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కంచర్ల కాశయ్య కొనియాడారు. గురువారం మంగళగిరి పట్టణ పరిధిలోని ఆత్మకూరు నిర్మల కాన్వెంట్ సెంటర్ వద్ద గల మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల కాశయ్య, వాకా రాంగోపాల్ గౌడ్, కారుమంచి రామారావు, చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని ఆయన ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. మహాత్మా పూలే తన సహచరి సావిత్రిబాయి పూలేతో కలిసి దేశంలోనే మొట్టమొదటి తన అనుచరులతో సత్య సోదక్ సమాజ్ సంస్థ ఏర్పాటు చేసి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని అన్నారు. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో లచ్చి తులసీదాస్, తాత కోటయ్య, తాత మహేశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, చిన్ని సత్యనారాయణ, పామర్తి కోటేశ్వరరావు, పి.ముక్కంటి, పంతగాని మరియదాసు, వాక కనకయ్య, విష్ణువర్ధన్, దారా గురునాథం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోన బోయిన శ్రీనివాస్ యాదవ్ భరోసా ఇచ్చారు. గురు వారం స్థానిక సంపత్‌నగర్‌లో జనసేన శ్రేణులతో కలిసి ఆయన పర్యటించారు. ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యలు తెలుసుకుంటూ, పరిష్కార హామీలు ఇస్తూ ప్రజల్లో భరోసా కలిగించారు. ప్రభుత్వంలో భాగస్వాములుగా ప్రజల సమస్యలు తీర్చే విధంగా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ప్రజలకు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనను ఓర్వలేకే వైసీపీ తమపై దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, వార్డు ప్రెసిడెంట్లు, స్థానిక నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర-నరసరావు పేట: పట్టణ పరిధిలోని లింగంగుంట్ల అగ్రహారం శ్రీ లక్ష్మి విజయ పార్కింగ్ రూమ్‌లో పేకాట ఆడుతున్న 9 మందిని రూరల్ పోలీ సులు దాడి చేసి పట్టుకున్నారు. వారి నుండి రూ.72 వేలు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ పోలీసులు తెలి పారు. తన పరిధిలో పేకాట, అసాంఘిక కార్యక్రమా లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

సమ సమాజ స్థాపనకు పూలే కృషి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: లింగ వ్యవస్థ, జాతి వివక్ష లేని సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జోన్ 5 టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర కొనియాడారు. గురువారం జిల్లా టీడీపీ కార్యాలయంలో పూలే వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జోన్ 5 ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, జిల్లా బిసి విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే తన జీవితాంతం పేదలు, మహిళల అభ్యున్నతి కోసం ఎన లేని కృషి చేశారని, ఆయన ఆశయాలను, లక్ష్యాలను విస్తృ తంగా ప్రచారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. టీడీపీ నాయకులు కసుకుర్తి హనుమంతరావు, గోళ్ళ ప్రభాకర్, కంచర్ల శివరామయ్య పాల్గొన్నారు.

ఆశా కార్యకర్త మృతికి సంతాపం

విశాలాంధ్ర-తెనాలి : ఆశా కార్యకర్త మువ్వా శివకుమారి మృతికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కొర్రా విజయలక్ష్మి తన ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. గురువారం తెనాలి విచ్చేసి నందులపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విధుల పట్ల సేవా తత్పరతతో బాధ్యతా యుతంగా ఉండే శివకుమారి అకాల మరణం అందరిని కలచి వేసిందన్నారు. ఎంతో విధేయతతో నిస్వార్థ సేవలు అందించిన శివకుమారి మరణం చాలా బాధ కలిగించిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ హెలెన్ నిర్మల, ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, ఆశాకార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. సభ ప్రారంభంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు.

జీజీహెచ్‌లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించుటకు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని చర్యలు తీసుకోవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ఆదేశించారు. జీజీహెచ్‌లో ట్రాఫిక్ సమస్యను సరిదిద్దుటకు గానూ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి దాని అమలుకు తీసుకోవాల్సిన చర్యలు నిమిత్తం ఆయన గురువారం జీజీహెచ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జీజీహెచ్‌లో క్రమబద్ధీకరించిన ట్రాఫిక్ సమస్యను గురించి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా 100 పడకల ట్రామా కేర్ ఐసీయూ ఏర్పాటు కోసం కావాల్సిన ప్రదేశాన్ని సందర్శించి అందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించా లని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం జీజీహెచ్‌లో కమర్షియల్ క్యాంటీన్ పునరుద్ధరించుటకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎస్ ఆర్ఎంఒ డాక్టర్ సతీష్ కుమార్, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్‌కుమార్, ఏడి సీహెచ్ నాగేశ్వరావు, 6వ డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత, స్థానిక నాయకులు, ఆసుపత్రి అధికారులు పాల్గొన్నారు.

ఖోఖో పోటీలకు ఒప్పిచర్ల విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - కారంపూడి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 25వరకు కారంపూడిలోని బ్రహ్మ నాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అండర్ 14 బాల బాలికల 68వ రాష్ట్ర స్థాయి ఖోఖోపోటీలు జరిగాయి. ఇందులో భాగంగా కారంపూడి మండలం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి చదువుతున్న వీరదాసు మనోహర్ ఉమ్మడి గుంటూరు జిల్లాకు ప్రాతినిధ్యం వహించి జిల్లాకు ప్రథమ స్థానం రావడంలో కీలక పాత్ర పోషించి మంచి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఆంధ్రప్రదేశ్ ఖోఖో బాలుర జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు విజయ లలిత గురువారం తెలిపారు. వీరదాసు మనోహర్ డిసెంబర్ నెలలో మహారాష్ట్రలో జరిగే అంతర రాష్ట్ర అండర్ 14 ఖో ఖో జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ ఖోఖో బాలుర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్న రత్తయ్య తెలిపారు. మనోహర్‌ను ఉపాధ్యాయులు ఆశా, దుర్గా దేవి, హనుమంతరావు, అబ్దుల్ రఫి, అంజిరెడ్డి, నిర్మల, రమాదేవి, సునీత, కిరణ్ కుమారి బలరాం, సీతా మహాలక్ష్మి, సంధ్యా, విద్యా కమిటీ చైర్మన్ రామకోటేశ్వరరావు, సర్పంచ్ పుష్పలత శివరామ్, గ్రామస్థులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

NOTICE

IN THE COURT OF PRL.DIST. JUDGE:: GUNTUR

M.V.O.P. No. 144 / 2018

Between:
Puram Seshamma. .... Petitioner
And
Modipuram Mahipal & Others. ...Respondents

To,
R-4: Yemapongu Prasad, S/o.Y.Veera Swamy, R/o.Papayapalem Village, Bellamkonda(Md),Guntur Dt, Presently Palnadu Dist- 522 411.

పై నెంబరు ఓ.పి.ని పిటీషనరు యాక్సిడెంటులో తనకు తగిలిన దెబ్బలకు నష్టపరిహారం కొరుచూ దాఖలుచేయగా సదరు పిటీషనులో 4వ రెస్పాండెంటు అయిన మీకు పైకోర్టు వారినుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.09-12-2024కి వాయిదావేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది: 09-12-2024

G.V. సుబ్బారావు, J. సురేష్ బాబు,
పిటీషనరు తరపు అడ్వకేట్స్, అరండల్ పేట, గుంటూరు.

NOTICE

IN THE COURT OF PRL.DIST. JUDGE:: GUNTUR

M.V.O.P. No. 145 / 2018

Between:
Bijjam Ramana ..... Petitioner
And
Modipuram Mahipal & Others. ...Respondents

To,
R-4: Yemapongu Prasad, S/o. Y.Veera Swamy, R/o.Papayapalem Village, Bellamkonda(Md),Guntur Dt, Presently Palnadu Dist- 522 411.

పై నెంబరు ఓ.పి.ని పిటీషనరు యాక్సిడెంటులో తనకు తగిలిన దెబ్బలకు నష్టపరిహారం కొరుచూ దాఖలుచేయగా సదరు పిటీషనులో 4వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.09-12-2024కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది: 09-12-2024

G.V. సుబ్బారావు, J. సురేష్ బాబు,
పిటీషనరు తరపు అడ్వకేట్స్, అరండల్ పేట, గుంటూరు.

NOTICE

IN THE COURT OF PRL.DIST. JUDGE:: GUNTUR

M.V.O.P. No. 146 / 2018

Between:
Nidigondla Naga Lakshmi .... Petitioner
And
Modipuram Mahipal & Others. ...Respondents

To,
R-4: Yemapongu Prasad, S/o.Y.Veera Swamy, R/o.Papayapalem Village, Bellamkonda(Md),Guntur Dt, Presently Palnadu Dist- 522 411.

పై నెంబరు ఓ.పి.ని పిటీషనరు యాక్సిడెంటులో తనకు తగిలిన దెబ్బలకు నష్టపరిహారం కొరుచూ దాఖలుచేయగా సదరు పిటీషనులో 4వ రెస్పాండెంటు అయిన మీకు పైకోర్టు వారినుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.09-12-2024కి వాయిదావేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది: 09-12-2024

G.V. సుబ్బారావు, J. సురేష్ బాబు,
పిటీషనరు తరపు అడ్వకేట్స్, అరండల్ పేట, గుంటూరు.

NOTICE

IN THE COURT OF PRL.DIST. JUDGE:: GUNTUR

M.V.O.P. No. 150 / 2018

Between:
Udayagiri Malleswari ..... Petitioner
And
Modipuram Mahipal & Others. ...Respondents

To,
R-4: Yemapongu Prasad, S/o. Y.Veera Swamy, R/o.Papayapalem Village, Bellamkonda(Md),Guntur Dt, Presently Palnadu Dist- 522 411.

పై నెంబరు ఓ.పి.ని పిటీషనరు యాక్సిడెంటులో తనకు తగిలిన దెబ్బలకు నష్టపరిహారం కొరుచూ దాఖలుచేయగా సదరు పిటీషనులో 4వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.09-12-2024కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది: 09-12-2024

G.V. సుబ్బారావు, J. సురేష్ బాబు,
పిటీషనరు తరపు అడ్వకేట్స్, అరండల్ పేట, గుంటూరు.

విశాలాంధ్ర

శుక్రవారం 29 నవంబరు | 2024

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో 56వ డివిజన్ వెంకటాద్రి పేటలో పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు స్థలంలో నిర్మాణానికి రూ.5 లక్షలు అర్హులైన పేదలకు ఇవ్వాలని వ్యక్తిగత అర్జీలు పేదలతో పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి పల్లె యేసురత్నం, డేవిడ్, ఏసు, వెంకటేశ్వరరావు, భార్గవ్, చిన్న కొండయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోట మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి 32 లక్షల మందికి పట్టణాలలో సెంటు, ఇంటి నిర్మాణానికి రూ. 1.80 లక్షలు ఇస్తామని చెప్పిన సమయం లోనే సీపీఐ పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెలలో మూడు సెంట్లు ఇచ్చి సౌకర్యవంతమైన ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వివిధ రకాల ఆందోళనలు నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా చంద్రబాబు పట్టణాలలో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ సీపీఐగా పట్టణాల్లో రెండు సెంట్లతోపాటు ఇసుక, ఇటుక, కంకర రేట్లు పెరిగిన కారణంగా రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పట్టణాల్లో రెండు సెంట్లు, నిర్మాణానికి రూ.5 లక్షలు ఇచ్చి నగర ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పనులు ప్రారంభించేలా చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మంజూరైన పనులను తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి చెప్పారు. గురువారం ఇంజనీరింగ్, ఎలక్ట్రిసిటీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు మొదలు పెట్టని కాంట్రాక్టర్ల మీద చర్యలు తీసుకోకుండా ఎందుకు మెతక వైఖరి అవలంభిస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డు పనులు ఎందుకు ముందుకు కదలటం లేదని ప్రశ్నించారు. బ్రాడిపేటలో మిగిలిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో ప్రతి వీధి దీపం వెలగాలని, విస్తరించిన ప్రాంతాల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలో తాగునీరు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశం చారు.

జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: గ్రామాల్లో చేపట్టిన ఇంటింటి జియోట్యాగింగ్ నూరు శాతం పూర్తి చేయాలని ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్య సూచించారు. మండలంలోని కారుమంచి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి జియోట్యాగింగ్ ప్రక్రియను ఎంపీడీఓ క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ జియోట్యాగింగ్ ప్రక్రియ శరవేగంగా జరుగుతున్నదని గ్రామాల్లోని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఆయన వెంట డిజిటల్ అసిస్టెంట్ శిరీష్ ఉన్నారు.

ఏఎస్ఎన్ విద్యార్థులు టీసీఎస్‌కు ఎంపిక

విశాలాంధ్ర-తెనాలి : ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 68 మంది ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీ టీసీఎస్‌కు ఎంపిక అయినట్లు కళాశాల ఛైర్మన్, మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ తెలిపారు. ఆ కంపెనీ దేశవ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ క్వాలిఫైర్ టెస్ట్‌లో ఎంపిక అయినవారికి నవంబర్ 7వ తేదీన విజయ వాడలో ముగ్గురి ప్యానెల్ మెంబర్స్‌తో కూడిన టీసీఎస్ బృందాలు ఎంపికలు నిర్వహించినట్లు తెలి పారు. ఈ ఎంపికలో తమ విద్యార్థులు మంచి ప్రతిభ కనపరనందుకు గర్వంగా ఉందన్నారు. వీరికి కంపెనీ ఆఫర్ లెటర్స్ విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకు అనుగుణంగా నడుచుకుందామని ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక పల్నాడు రోడ్ సెంటర్లోని పూలే విగ్రహానికి డాక్టర్ అరవింద బాబుతో పాటు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు గురువారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య ఆవశ్యతను మొట్టమొదటగా గుర్తించిన వ్యక్తి పూలే అని అన్నారు. ఆ మహనీయునికి ఆయన ఆశయాలను కొనసాగించటమే మనమిచ్చే విలువైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులు వేసవిలో నిర్వహించాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : బోధనకు ఆటంకంగా మారిన శిక్షణ తరగతులను వేసవిలో నిర్వహించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.పెదబాబు, డీకే సుబ్బారెడ్డిలు ఒక ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయులకు బోధన సామర్థ్యాలు పెంపుదల కోసం నిర్వహించబడుతున్న రెసిడెన్షియల్ శిక్షణా తరగతుల వలన తీవ్రమైన ఒత్తిడి ఫలితంగా ఉపాధ్యాయులు పరోక్షంగా, ప్రత్యక్షంగా మాన సిక ఒత్తిడికి గురై నేడు విజయనగరంలో రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తున్న శ్రీనివాసరావు అనే ఉపాధ్యాయుడు మరణించడం బాధాకరమని అన్నారు. వారి మరణానికి గుంటూరు జిల్లా శాఖ తరపున సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉపాధ్యాయులకు నాన్-రెసిడెన్షియల్ విధానంలో కానీ లేదా ఆన్‌లైన్‌లో గాని శిక్షణా తరగతులు నిర్వహించాలని, శిక్షణా తరగతులను కూడా సాధ్యమైనంత వరకు వేసవి సెలవులలో నిర్వహించి బోధనకు ఆటంకం లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చలికాలంలో గుండె జబ్బులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వాలు మారినప్పటికీ బోధనేతర కార్యక్రమాలు ఇంకనూ అమలు చేయడం వల్ల క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో బోధనపై దృష్టి పెట్టలేక బోధనేతర కార్యక్రమాలు ఆన్‌లైన్ పనులు సకాలంలో పూర్తి చేయడానికి తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. తక్షణమే ఈ శిక్షణా తరగతులను రద్దుచేసి నాన్ రెసిడెన్షియల్ విధానంలో మండల స్థాయిలో నిర్వహించడానికి ఏర్పాటు చేయాలని కోరారు.

గల్లా అశోక్‌కు ఘన స్వాగతం



విశాలాంధ్ర-తాడేపల్లి : దేవకీ నందన వాసుదేవ చిత్రం ద్వారా సినీ హీరోగా పరిచయమై చిత్రం విడుదలై విజయవంతమైంది. ఈ నేపథ్యంలో గుంటూరు నుంచి విజయవాడ వెళ్తున్న సినీ హీరోకి తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని మణిపాల్ హాస్పిటల్ వద్ద ఘన స్వాగతం లభించింది. టీడీపీ నాయకులు కొమ్మారెడ్డి కిరణ్, జంగాల వెంకటేష్, ఇతర టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గల్లా అశోక్‌కు పూలదండలు వేసి శాలువాతో సత్కరించారు. కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడుతూ అటు గల్లా వారసులుగా ఇటు ఘట్టమనేనికి ఏమాత్రం తీసిపోకుండా సినీ హీరోగా మొదటి చిత్రం విజయవంతమైందని అన్నారు. గల్లా అశోక్‌కు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికినట్లు తెలిపారు. టీడీపీ నాయకులు చిగురుపాటి సుబ్బారావు, కాసిం ఖాన్, నాగుల్, కాసాంగడ్డ శ్రీను, రాయపూడి కిరణ్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-పెదకాకాని : సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు, కుల వివక్షను వ్యతిరేకంగా కొట్లాడి ప్రజానీకం కోసం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడిన దీనజన బాంధవుడు, సమ సమాజ స్థాపనలో భావితారాలకు నిత్య స్ఫూర్తి, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతీరావ్ పులే 134వ వర్ధంతి సందర్భంగా పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు పూలే చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పాలిమర్ సాయంతో పర్యావరణ కాలుష్యం తగ్గించవచ్చు



విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జీవశక్తితో సులభంగా కరిగే పాలిమర్లను అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చునని పూణెలోని సోమయ్య విద్యావిహార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సీవీ అవధాని పేర్కొన్నారు. విజ్ఞాన్స్ వర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగం లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, సెర్బ్ ఇండియా ఏఎన్ఆర్ఎఫ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 'ఫ్రాంటియర్స్ ఇన్ పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎన్ఎఫ్‌పీఎస్‌టీ-2024)' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి కాన్ఫరెన్స్‌ను గురువారం వైభవంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కాన్ఫరెన్స్‌కు సంబంధించిన ప్రొసీడింగ్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ప్రొఫెసర్ సీవీ అవధాని మాట్లాడుతూ పాలిమర్ సైన్స్, టెక్నాలజీ రంగం ఎన్నో విధాలుగా ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తుందన్నారు. కేరళలోని సెయింట్ బెర్చ్‌మన్స్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రెంజిత్ థామస్ మాట్లాడుతూ పాలిమర్లు ప్లాస్టిక్, రబ్బర్, ఫైబర్స్, ప్యాకేజింగ్, మెడికల్ పరికరాలు వంటి అనేక విభాగాల్లో వినియోగిస్తారని విద్యార్థులకు తెలియజేశారు. ప్లాస్టిక్ కాలుష్యానికి ప్రత్యామ్నాయంగా బయోపాలిమర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. భువనేశ్వర్‌లోని ఐఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.విజయక్రిష్ణ మాట్లాడుతూ నానోపాలిమర్లు చిన్న పరమాణు స్థాయిలో రూపొందించి అధిక నాణ్యత కలిగిన వస్తువులను సృష్టించేందుకు ఉపయోగపడుతున్నాయన్నారు. మెడికల్ డయాగ్నోస్టిక్స్, కేన్సర్ చికిత్స, ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీలలో వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ఐఐసీటీ సైంటిస్ట్ డాక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

స్థలాలు ఇచ్చి పేదలను ఆదుకోవాలి

విశాలాంధ్ర-తాడికొండ: ఇళ్లు లేని నిరుపేదలకు స్థలాలిచ్చి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేడా హనుమంతరావు కోరారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల అర్జీలను గురువారం రాశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణ ప్రాంత పేదలకు రెండు సెంట్లు, గ్రామీణ పేదలకు మూడు సెంట్లు స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని వాగ్దానం చేసిందని గుర్తుచేశారు. పంచాయతీ కార్యదర్శి జి.హరి బాబుకు అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్‌రావు, మహిళా సమైక్య నాయకురాలు తోకల అనురాధ, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, కుర్ర అనిల్ కుమార్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పెదకూరపాడు మండలానికి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పంపిణీ చేశారు. క్యాంపు కార్యాలయంలో 12 మంది బాధితులకు రూ.14,02,069లు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనారోగ్యం భారిన పడిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయాన్ని అందిస్తుందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల కూటమి నాయకులు మల్లెల మధుబాబు, కె.శివయ్య తదితరులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల ఆశాజ్యోతి పూలే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త షేక్.నూరి ఫాతిమా పిలుపునిచ్చారు. పూలే వర్ధంతి సందర్భంగా మార్కెట్ సెంటర్ కూడలి నందు ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆమె మాజీమంత్రి అంబటి రాంబాబుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ బలహీన వర్గాల్లో మహిళలు చదువుకోవాలని ఆరాటపడిన వ్యక్తి పూలే అని కొనియాడారు. పూలేకు నివాళులర్పించిన వారిలో కార్పొరేటర్లు ఫర్హాన, అజయ్, వైసీపీ నాయకులు పునూరి నాగేశ్వరరావు, అగ్గిపెట్టి రాజు, తుమ్మేటి శ్రీను, మర్రి సత్యం, మద్దిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జఫర్‌ఖాన్, గుజ్జుల రామకృష్ణారెడ్డి, పసుపులేటి రామయ్య, ఆవుల కోటేశ్వరరావు, కేసరి సుబ్బులు సుబ్బారెడ్డి, నరకట్ల శ్రీను, యాదాల చిన్న, నందేటి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నిర్ధారణ చేసుకోవాలి

విశాలాంధ్ర-దుర్గి : పట్టభద్రుల ఓటు నమోదు చేసుకున్న వారు తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నోటీసు బోర్డులో కానీ ఆన్‌లైన్‌లో ఎన్నికల కమిషన్ వెబ్ సైట్‌లో కానీ ఓటు పరిశీలన చేసుకోవాలని తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వులనుసరించి తహశీల్దార్ పారదర్శకత పాటిస్తూ కృష్ణా-గుంటూరు పట్టభద్రుల శాసనమండలి సభ్యుని ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నూతన ఓటర్ల ముసాయిదా జాబితాను నోటీసు బోర్డులో ప్రదర్శించారు.

పట్టణ సమస్యలపై పోరాడుతాం : సీపీఐ

విశాలాంధ్ర-తిరువూరు: భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కమిటీ సమావేశం గురువారం సీపీఐ సుంకర వీరభద్ర భవనంలో ఎస్.కె. నాగుల్ మీరా (కార్పెంటర్) అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. గంపలగూడెం మండలం సీపీఐ సీనియర్ నాయకులు సువారపు జగన్మోహన్ రావు (95) అనారోగ్య కారణంగా మంగళవారం మరణించగా వారి మృతికి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సమావేశం లో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ పట్టణంలో సెంటు స్థలం లేని నిరుపేద నిర్వాసితులకు ఇళ్ల స్థలాలను కేటాయిం చాలని డిమాండ్ చేశారు. పట్టణంలో 1570 టిట్కో ఇల్లు నిర్మించగా అవి నిరుపయోగంగా అసాంఘిక కార్యక్రమా లకు అడ్డాగా మారాయన్నారు. మంచినీరు, విద్యుత్తు, రోడ్లు, పనుల పునర్దీకరణ పనులు వేగవంతం చేసి టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందేలా కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం టిడ్కో గృహాలను గాలికి వదిలేసి పట్టణంలో లబ్ధిదారుల నుంచి రూ.25వేలు, రూ.75 వేలు వసూలు చేసి వారికి పంగనాథం పెట్టారు. లబ్ధిదారుల పేర్ల మీద బ్యాంకుల్లో లోన్లు తీసుకొని వారిని ఇబ్బందులకు గురి చేశారు. మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలందరికీ తాగునీటి సదుపాయాన్ని కల్పించి రారన్న వేసవి కాలంలో పట్టణవాసుల దాహార్తిని తీర్చాలని డిమాండ్ చేశారు. పట్టణంలో పక్కా డ్రైనేజీ వ్యవస్థని నిర్మించాలని కోరారు. లేని పక్షంలో ధర్నా కార్యక్రమం నిర్వ హించి ప్రజల పక్షాన పోరాడుతా మన్నారు. సీపీఐ తిరు వూరు నియోజకవర్గం కార్య దర్శి ఎస్.కె. నాగుల్ మీరా, పట్టణ కార్యదర్శి మాల పాటి ఉదయ్, వ్యవసాయ సంఘ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వర రావు, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎస్కే సుభాని, గురుబ్రహ్మం, మాదాసు ప్రసాద్, మల్లెల నరసింహారావు, పెయింటర్‌శీను, ఎస్కేమస్తాన్, యాకూబ్ పాల్గొన్నారు.

గిరిజన గురుకులం చాలీచాలని వేతనం

- రోజంతా వెట్టిచాకిరి
- కనిపించని పని భద్రత
- రోజుల తరబడి సాగుతున్న సమ్మె బాట

విశాలాంధ్ర-విస్సన్నపేట : ప్రభుత్వం నిర్వహిస్తున్న గిరిజన గురుకుల విద్యాలయాల్లో ఏళ్ల తరబడి బోధన సాగిస్తున్న ఉపాధ్యాయుల పరిస్థితి దయనీయంగా ఉంది. న్యాయమైన తమ సమస్యలు పరిష్కారం చేయాలని గత 13రోజులుగా ఆందోళన బాట పట్టి సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించని దుస్థితి నెలకొంది. ప్రభుత్వం గిరిజన సామాజికవర్గాల్లో విద్యాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా పలుప్రాంతాల్లో గిరిజన బాలుర, బాలికల గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసింది. వీటిలో పనిచేస్తున్న సిబ్బందిని తొలుత అతిథి ఉపాధ్యాయులుగా, తరువాతి కాలంలో పార్ట్‌టైం ఉపాధ్యాయులుగా కొనసాగించారు. 2008 నుంచి విధులు నిర్వర్తిస్తున్న వీరు తెల్లవారుజామున 5 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు నిరంతరం పనిచేయాల్సి ఉండగా, ఇచ్చే వేతనాలు అంతంతమాత్రంగా చెల్లిస్తున్నారు. ఏళ్ల తరబడి బాధ్యతలు నిర్వర్తిస్తున్నా ఉపాధ్యాయ నియామకాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వకపోగా, కనీసం కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా సైతం గుర్తింపుకు నోచుకోలేదు. ఈ క్రమంలో కస్తూర్బా, మోడల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా గుర్తించటంతో పాటు, మరిన్ని సదుపాయాలు కల్పించగా, అంతకుమించి శ్రమ చేస్తున్న గిరిజన ఉపాధ్యాయులను గుర్తించలేదు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో విస్సన్నపేట, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ, ఉయ్యూరు, కంభంపాడు (ఎ.కొండూరు మండలం), కొండపర్వ(విస్సన్నపేట మండలం) గిరిజన గురుకుల పాఠశాలలు, కొండపర్వలో ఒక కళాశాల కొనసాగుతున్నాయి. వీటిలో ఏళ్ల తరబడి 65 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు. తమకు ఉపాధ్యాయ నియామకాల్లో ప్రాధాన్యం కల్పించాలని, కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా గుర్తించాలనే ప్రధాన డిమాండ్లతో వీరు గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తుండగా, ఈ ప్రభావం ఇప్పటికే విద్యాబోధన, ఇతర సదుపాయాల కల్పనపై దుష్ప్ర భావం చూపుతోంది. ప్రభుత్వం వీరి సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

మంత్రి నాదెండ్ల మనోహర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-పెడన : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. గురువారం కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి నాదెండ్ల మనోహర్ నియోజకవర్గం నడుపూరు చేరుకుని స్థానిక ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్‌తో కలసి గూడూరు మండలానికి చేరుకున్నారు. మంత్రి వెంట గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నియోజకవర్గ జనసేన నాయకులు ఉన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకొని సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఓడుగు చైతన్య కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఏఐటీయూసీ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు మాట్లా డుతూ 1827 ఏప్రిల్ 11 పూణే గ్రామంలో జ్యోతిరావు పూలే జన్మించారని, స్వతంత్ర ఉద్యమానికి ముందే బడుగు బలహీన దళిత వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, వారి అభివృద్ధి ఆయన ధ్యేయంగా పని చేసిన ఘనత ఆయన సొంతమన్నారు. వీరు అభివృద్ధి చెందాలంటే చదువు అవశ్యకత ఎంతైనా అవసరమని ఆయన గ్రహించి ప్రాథమిక విద్యకు పునాదివేసి వారందరూ విద్య అభ్యసించేలా ఆయన కృషి చేశారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు జ్యోతిరావు పూలే అంటే ఎనలేని అభిమానం అని ఆయన రచించిన శూద్రులు ఎవరుఅనే గ్రంథం జ్యోతిరావుకు అంకితం చేశా రంటే ఆయన వ్యక్తిత్వం ఎటు వంటిదో మనం అర్థం చేసుకోవాలని, వారి ఆశయ సాధన కోసం మనం దృఢ నిశ్చయంతో ముందుకు పయనించాలన్నారు. సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, మహిళా సమైక్య నాయకురాలు ఓడుగు రత్నకుమారి, మోదుమూడి నాగరాజు, బండి రాఘవమ్మ, షేక్ జాన్ బి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-పెడన: పెడన మండలం లోని చేవేంద్ర, గురివింద గుంట గ్రామలలో రైతు సేవ కేంద్రం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్రీమతి నూరున్నిసా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వారు సాధారణ రకము (కామన్) క్వింటాల్‌కు రూ.2300లు, 75 కేజీలకు రూ.1725లు మరియు గ్రేడ్ "ఏ" రకము క్వింటాల్‌కు రూ.2320లు, 75 కేజీలకు రూ.1740లు కనీసం మద్దతు ధర ప్రభుత్వం చెలిస్తుందని రైతులు రైతు సేవ కేంద్రలలో షెడ్యూలింగ్ చేయించుకొని జి పి ఎస్ ఉన్న వాహనం ద్వారా ట్రక్ షీట్‌తో ధాన్యం ను మిల్లర్ లకు తరలించిన రైతుల ఖాతాలో 48 గంటలలో ప్రభుత్వం వారు నగదు జామచేస్తారని రైతులు విధిగా పౌర సరఫరాల శాఖ అధికారుల సూచనలు పాటించాలని ధాన్యం విక్రయాలలో దళారులను నమ్మి మోసపోవద్దని రైతులు ధాన్యం తరలింపు విషయంలో ఏమైనా అనుమానాలు/సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబరు 1967, జిల్లా కంట్రోల్ నెంబర్ 8247693551ను వినియోగించుకోవాలని తెలియచేశారు.

మొవ్వలో తెర లేపిన దళారీ వ్యవస్థ

- రోడ్డపక్కనే నెట్లు వేసుకుని కాపలాకాచుకుంటున్న రైతులు
- దళారులు దోపిడీకి అనుకూలంగా మారిన వాతావరణం
- రైతులే నేరుగా మిల్లర్లకు అమ్మకాలు

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లా లోని మొవ్వ మండలంలోని పలు గ్రామాలలో కోత కోసిన పొలాల సాక్షిగా ఎటు చూసినా ధాన్యం రాశులు, నెట్లు వేసినధాన్యం బస్తాలు దర్శనమిస్తున్నాయి. గ్రామాలలో వారం రోజులుగా ఇదే పరిస్థితి!!. ఏగ్రామంలోనైనా కాసింత ఖాళీ ప్రదేశం కనబడితే యంత్రాలతో కోసిన ధాన్యమే కనబడుతోంది. అలాగే పొలాల వద్ద కూడా కాటావేసిన బస్తాల దర్శనమిస్తున్నాయి. దీనికి కారణం రైతు సేవా కేంద్రాలు గాని, మిల్లర్లు గాని ధాన్యం కొనుగోలు చేయకపోవటమేననిరైతులు ఆవేదన చెందుతున్నారు. అయితే మండలంలోని భట్ల పెనుమర్రు, అయ్యంకి, పెడసనగల్లు, గూడపాడు తదితర ప్రాంతాలలో ఈ సమస్య అధికంగా ఉంది. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాలు రూ.1740లు, కామన్ రకం రూ.1725లున్నా దళారీలు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మూడు నుంచి నాలుగు వందల వరకు తక్కువకు అడగటమే కాకుండా అప్పటివరకు మీదే బాధ్యత అంటూ పేర్కొనడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి గత నాలుగైదు రోజులుగా గ్రామంలో కొనసాగడంతో బస్తాల వద్ద వంతుల వారీగా కాపలాలు నిర్వహింకొంటున్నారు. రైతు సేవా కేంద్రాలలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు సిబ్బందిపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణల సైతం వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణం పరిస్థితి మబ్బులు పట్టి ఇప్పుడో కసేపటికో వర్షం పడే రీతిలో ఉండటంతో రైతులకు కంటిమీద కునుకులేకుండా పోయింది. గత ఏడాది అధిక వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు పై ఆంక్షలు విధించడంతో భట్లపెనుమర్రు గ్రామంలో అప్పుడు కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. అప్పటి జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్, అప్పటి శాసన సభ్యులు కైలేఅనిల్ కుమార్ వచ్చి రైతులతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యే దిశలో సూచనలు ఇవ్వటంతో పరిస్థితి చక్కబడింది. అయితే ఈ ఏడాది కూడా వరి కోతల సమయంలో అలాంటి సంఘటన పునరావృతమయ్యే పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఇటీవల కొంతమంది మండల తహసిల్దార్ కే మస్తాన్ దగ్గరికి వెళ్ళగా ధాన్యం తేమ శాతాన్ని ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా చూసుకోవాలని సూచించారని అలాగే మిల్లర్ల వద్దకు వెళ్లి వారి సలహాలు పాటించాలని పేర్కొన్నట్లురైతులుపేర్కొంటున్నారు. గ్రామాలలో ఈ పరిస్థితి చక్కబడాలంటే ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు సమన్వయంతో నిర్ణయం తీసుకొని రైతులకు సహకరించాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహానియుడు జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమం నేత వీరంకి గోకర్ణేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక బావాజీ పేట బీసీ సంక్షేమం కార్యాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రటానికి పూలమాలలు వేని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలకు విద్య ఎందుకు అంటున్న రోజుల్లో స్త్రీల కోసం పాఠశాలను ప్రారంభించి వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మదేశం వసంత్‌కుమార్, కొండాయగుంట రాము, గుర్రం ఏడుకొండలు, బత్తిన సీతారామయ్య, పోతుల విల్సన్ రాజు, కాటూరి రంగనాథ్‌లు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా సీనియర్ ఆర్చరీ క్రీడాకారుల జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: కృష్ణా జిల్లా ఆర్చర్య అసోసియేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ పురుషుల మహిళల జట్లు ఎంపిక చేసినట్లు జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి.వేణు గోపాలరావు, కార్యదర్శి చెరుకూరి కృష్ణ కుమారి తెలిపారు. ఎంపికయిన జిల్లా జట్లు డిశెంబర్ 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు విజయవాడ శాత వాహన కళాశాలలో ఆంధ్రప్రదేశ్ 31వ సీనియర్ ఇండియన్ రౌండ్, 44వ సీనియర్ రికర్వ్, 20వ సీనియర్ కాంపౌండ్ అంతర్ జిల్లాల ఆర్చరీ చాంపియన్షిప్ కు కృష్ణాజిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. నేషనల్ జడ్జ్ బెవర వెంకటరమణలు ఈ ఎంపికను నిర్వహించారనీ తెలియజేశారు. **రికర్వ్ (మహిళలు) :** కె. చంద్ర హాసిని, కే యుక్త శ్రీ, టి.భువన రాజేశ్వరి, టీ. వైష్ణవి, సి హెచ్. డాలీ శివాని, ఎ. సిరి అన్నసిత, కె. పూజిత **కాంపౌండ్ (పురుషులు) :** పి. త్రినాథ్ చౌదరి, బి. రవి తేజ ఇ.సాయి రాధాకృష్ణ మూర్తి, పి. చరణ్ శ్రీకర్ అబ్దుల్ రషీద్, జి. బాజీ నాగుల్ మీరా. **ఇండియన్ రౌండ్ (మహిళలు):** ఎం.జయలక్ష్మి **రికర్వ్ (పురుషులు) :** ఎం. జయంద్ర నాయుడు, ఎ. శ్రీ కృష్ణ ఆస్తిక్, వై. వేణు గోపాల్ రావు **కాంపౌండ్ (మహిళలు) :** కె. రిషి కీర్తన, బి. షణ్ముకి నాగ సాయి, బి.ప్రియా వైష్ణవి ఉన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర - గుడివాడ : బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం బీసీ సంఘం నియోజక వర్గం అధ్యక్షుడు దారం నరసింహారావు అధ్వర్యంలో స్థానిక ముగుబజార్ వద్ద గల మహాత్మా జ్యోతిరావ్ సావిత్రి పూలే విగ్రహాలకు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ ఎఇ జి.టి నాయుడు, దళిత నాయకులు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధకార్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రత్తయ్యకు సన్మానం

విశాలాంధ్ర - కృత్తివెన్ను : మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్యను గురువారం ఘనంగా సన్మానించారు. లక్ష్మీపురం సాయిబాబా గుడిలో జరిగిన అన్న సమాధానం కార్యక్రమంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సాయిబాబా ఆలయం కమిటీ చైర్మన్ అంది రామాంజనేయులు ఆధ్వర్యంలో కూటమి కార్యకర్తలు రత్తయ్యను ఘనంగా సత్కరించారు. పులగం చిన్న, కొప్పర్తి రంగారావు, పులగం బుజ్జి, కొప్పర్తి ఏసుబాబు పులగం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు నిధులు మంజూరు

విశాలాంధ్ర-తిరువూరు: గంపలగూడెం మండలం పెను గొలను గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జరుగు తున్న సీసీ రోడ్లకు పనులకు గురువారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన సంగెపు లలిత గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, కింద నిధుల్లో 65 లక్షల మంజూరు అయ్యాయని తెలి పారు. కార్యక్రమంలో గ్రామం సర్పంచ్ భర్త సంగెపు దేవసహాయం, 8వార్డ్ నెంబర్ మట్టంజ బుచ్చాలరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆధైర్యపడొద్దు : నాదెండ్ల

కనుమూరిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల, ఎమ్మెల్యే వర్ల.

విశాలాంధ్ర-పమిడిముక్కల: నవంబరు 28: రైతుల వద్దనున్న ప్రతి ధాన్యపు గింజని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ అన్నారు.గురువారం పామర్రు నియోజకవర్గం పర్యటన లో భాగంగా కనుమూరి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే వర్ల కుమార రాజాతో పర్యటించి రైతులు సమస్యలు తెలుసుకున్నారు. వాతావరణ మార్పులతో రైతులు ఆందోళన చెంది పంట మిషన్ తో కోసి రహదారులు పై ధాన్యం ఆరుదలకు ఇబ్బందులు పడుతున్న తీరు చూసానని ఎవ్వరూ అధైర్యపడవద్దని రైతులు తమ ధాన్యాన్ని సహకార కేంద్రాలకు లేదా మిల్లర్లుకు అమ్ముకోవచ్చుని తెలిపారు. ధాన్యం 17 శాతమని ముందుగా చెప్పారని ప్రస్తుత పరిస్థితుల్లో 24,25 తేమ 24,25 శాతం వున్నా తీసుకోమని అధికారులకు చెప్పామని పామర్రు నియోజకవర్గం లో 600మెట్రిక్ టన్నుల కొనుగోలు చేశారని అది 1000 మెట లు కొనుగోలు చేయ్యాలని రవాణా వాహనాలకు జిపిఎస్ లేక పోయినా ధాన్యం రవాణా చేసుకొ వచ్చుని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు నిజా యితీగా, పారదర్శకంగా రైతులకు 24గంటలలో చెల్లింపు లకు కృషి చేస్తున్నారని తెలిపారు. దేవుని దయవలన వాతావరణం అనుకూలిస్తుందని రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వర్ల కుమార రాజా,తాడిశెట్టి నరేష్ ఏస్.కృష్ణ సుమన్ పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు మంత్రి వెంట వున్నారు.

ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి సమష్టి లక్ష్యం కావాలి

- కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సమాజంలో పేద, బలహీన, అట్టడుగు వర్గాల వారికి విద్యను అందిస్తున్న ప్రభుత్వ విద్యా రంగాన్ని బలో పేతం చేయడం ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల అధికారుల సమిష్టి లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ అన్నారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని డెమొక్రటిక్ పీఆర్టీయు ఉపాధ్యాయ సంఘ నేతలు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను

మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువాతో సత్కరించి రాజ్యాంగ దినోత్సవ జ్ఞాపికను అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ డెమొక్రటిక్ పీఆర్టీయు ఉపాధ్యాయ సేవాదళ్ పక్షాన ఎన్నో స్వచ్ఛంద విద్యా సామాజిక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా వరద బాధితుల సహాయ శిబిరాలు, మెడికల్ క్యాంపులు, కోవిడ్ సర్వీస్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్, ఉచితస్టడీ మెటీరియల్, జాషువా తెలుగు పురస్కారాలు, డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం యంగ్ సైంటిస్ట్ అవార్డులు, నో ప్లాస్టిక్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో పని చేసిన కలెక్టర్‌లతో కలిసి విద్యాసామాజిక సేవా కార్యక్ర మాలు నిర్వహించినట్లు చెప్పారు. మరిన్ని సేవా కార్యక్ర మాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మర్రి ప్రభాకర్, పీ.నాగరాజు, సీనియర్ నాయకులు డీ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

12వ డివిజన్‌లో పురోగతిలో ఇంటింటి సర్వే, జియో ట్యాగింగ్

12వ డివిజన్ ప్రత్యేకాధికారి వసీం బేగ్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని 12వ డివిజన్‌లో ఇంటింటి సర్వే, జియో ట్యాగింగ్ పురోగతిలో ఉన్నట్లు 12వ డివిజన్ ప్రత్యేకాధికారి వసీం బేగ్ తెలిపారు. ఇంటింటి సర్వే జియో ట్యాగింగ్ పురోగతిపై నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన ఎన్‌పీసీఐ నిర్ణయాత్మక చర్యలు, సర్వే పనులు పూర్తిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ, నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర గురువారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో వసీం బేగ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో గృహాల సర్వే, ఎన్‌పిసిఐ ఇన్‌యాక్టివ్ అకౌంట్స్ యాక్షన్ తీసుకున్న సర్వే యొక్క జియో ట్యాగింగ్ ను పూర్తి చేయాలని ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. అందుపై వార్డు సెక్రటేరియట్‌లోని వార్డు స్పెషల్ ఆఫీసర్లు, కార్యనిర్వాహకులందరూ ఉదయం 6గంటలకు ఫీల్డ్‌కు హాజరై క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని పరిశీలించి నివేదికను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు 2రోజుల్లో అందజేయాలని, దీనిలో భాగంగా 28, 29 తేదీల్లోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్; కమిషనర్ సూచించారు. కమిషనర్ ఆదేశాల మేరకు 28న 12వ డివిజన్‌లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి ప్రత్యేక అధికారి వసీం బేగ్ ఎన్‌పీసీఐ, ఇంటింటికి జియో ట్యాగింగ్ కార్యక్రమంలో సేకరించిన వివరాల నివేదికను ఉన్నతాధికారులకు అందజేసినట్లు బేగ్ తెలిపారు.

పదవులు ఇచ్చి సంఘాన్ని ప్రక్షాళన చేస్తాం : బోను నరేష్

విశాలాంధ్ర- వన్‌టౌన్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం కోసం పనిచేసే వారికి పదవులు ఇచ్చి పాత కమిటీలు ప్రక్షాళన చేస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్, ఇన్చార్జి బోను దుర్గానరేష్ తెలిపారు. గన్నవరం, ఏలూరు, పాలకొల్లు, రాజమండ్రి, ఉమ్మడి కృష్ణ, నెల్లూరు జిల్లాలతో పాటు ఇతర జిల్లాలకు కమిటీలు వేస్తున్నా మని, కొత్తగా నియమించిన వారికి నియామక పత్రాలు అందచేస్తున్నమని చెప్పారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బీసీ సంఘాలను నిర్మూలిస్తామని అయన స్పష్టం చేశారు. విజయవాడ గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం నేతలతో కలిసి పూలమా లలువేసి నివాళులర్పించారు. మీడియా సమావే శంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గా నరేష్ మాట్లా డుతూ బీసీ సంక్షేమ సంఘలు అనేకం పుట్టు కొస్తున్నాయని బీసీలు ఎవరిని నమ్మాలో తెలియని పరిస్థితి వస్తుందన్నారు.ముందుగా వాటి ప్రక్షాళన జరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చింతా శ్రీను, ఏలూరు జిల్లా ఇన్చార్జి భీమవరపు హేమ, కృష్ణాజిల్లా అధ్యక్షులు రంగు విక్రమ్, శారదా పాల్గొన్నారు.

వృద్ధురాలికి గ్యాస్ స్టౌవ్, సిలిండర్ వితరణ

విశాలాంధ్ర-ఘంటసాల: మండల పరిధిలోని అచ్చంపాలెం గ్రామానికి చెందిన వృద్ధురాలు నంద్యాల సీతమ్మకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాల మేరకు, అచ్చంపాలెం సర్పంచ్ గాజుల శ్రీనివాసరావు, తెలుగు యువత రాష్ట్ర నాయ కులు, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వర రావు (చిన్నా) కలిసి గ్యాస్ స్టౌవ్, సిలిండర్‌ను గురువారం అందజేశారు. వృద్ధురాలు నంద్యాల సీతమ్మ వంట పనులు చేసుకోవడంలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, తక్షణమే స్పందించి ఆమె ఇంటికి గ్యాస్ కనెక్షన్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, అచ్చంపాలెం ప్రాంతానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీస్ స్పోర్ట్స్ మీట్ అండ్ గేమ్స్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పోలీస్ క్రీడా సంబరాం ప్రారంభమైంది. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2024ను పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజ శేఖర బాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, పోలీసులు విధి నిర్వహణలో క్రీడలు దోహదపడుతాయన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం విధుల్లో ఉండే సిబ్బందికి క్రీడలు నూతనోత్సహన్ని ఇస్తాయన్నారు. క్రీడలతో శారీరక ధ్రుడత్వానికి, ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. సమాజానికి పోలీసులు దిక్సూచిగా మారాలని, యువతను మంచి మార్గంలో నడిచేలా పోలీసులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. త్వరలో యూత్ స్పోర్ట్స్‌ను కూడా నిర్వహించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. నేటీ యువత క్రీడలు పూర్తిగా మరచిపోతోందన్నారు. వారికి క్రీడల వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తామన్నారు. మహిళలు కూడా ఇంటికే పరిమితం కాకుండా ఎంచుకున్న రంగంలో ఎదిగేలా ప్రోత్సహించాలని, క్రీడల ద్వారా మానసిక ఉత్సాహంతో విధుల్లో కూడా మంచి ఫలితాలు సాధిస్తారని సీపీ రాజశేఖరబాబు ఆకాంక్షించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ క్రీడల్లో అందరూ బాగా ఆడాలని ఆకాంక్షించారు. మొత్తం ఆరు టీంలు, ఏడు అంశాల్లో పోటీ పడుతున్నారని తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, టగఫ్ వార్, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్, త్రోబాల్, డిస్కస్ త్రో, షార్ట్‌పుట్, బాట్మింటన్, రన్నింగ్ 100 మీటర్స్, 200 మీటర్స్, తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈనెల 30వతేదీ వరకు క్రీడ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆరోజు ముగింపు సభతో ముస్తుంద న్నారు. డీసీపీలు తిరుమలేశ్వరరెడ్డి, ఉమామశ్వరరాజు, ఏబీటీఎస్ ఉదయరాణి, కృష్ణమూర్తి నాయుడు, ఎస్‌వీడీ ప్రసాద్, జి.ఆనంద్‌బాబు, ఏడీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.

ఏ కొండూరులో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

విశాలాంధ్ర - ఏ కొండూరు: మండలంలో తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించారు గురువారం మండలంలో జరుగుతున్న జల్ జీవన్ మిషన్ పనులను ఆయన పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాలను వచ్చే మార్చి లోపు ప్రతి ఇంటికి అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంద న్నారు. అలానే ప్రాథమిక వైద్యశాలలో మినీ డయాలసిస్ సెంటర్‌లో కిడ్నీ రోగులకు డయాలసిస్ జరుగుతున్న తీరును గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు కిడ్నీ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఉచితంగా మందులు పంపిణీ కాకుండా నెలకు రూ పదివేల రూపాయల పెన్షన్ ను అందజేస్తున్నామని అదే విధంగా ఉచిత అంబులెన్స్ సర్వీస్ ద్వారా ప్రతి ఒక్కరిని ప్రాథమిక వైద్యశాలకు తీసుకువచ్చి డయాలసిస్ చేపించి మరల డయాలసిస్ రోగిని ఇంటి వద్ద దించడం జరుగుతుందని ఆయన అన్నారు అదేవిధంగా జిల్లా పరిషత్ పాఠశాలలో ఉన్న క్రీడా మైదానం లెవలింగ్ పనులను ఆయన పరివేక్షించారు. అనంతరం చీమలపాడు గ్రామంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు బెజవాడ శంకర్ తండ్రి బెజవాడ తాతయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు ఆయన కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి గిరిజన నాయకులు గోపిరాజు కటారి కోటేశ్వరరావు రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియా న్యాయంపల్లి రామకృష్ణ బెజవాడ శంకర్ మండల మైనార్టీ నాయకులు షేక్ ఆదం షరీఫ్ బాణావత్ బీమానాయక్ జంగా కిషోర్ పాల్గొన్నారు.

అథారిటీ చైర్మన్‌గా మట్టా ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలు నుందు గురువారం జరిగిన కార్యక్రమంలో ముడ వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ సమక్షంలో మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా మట్టా ప్రసాద్ పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పదవి బాధ్యతలు చేపట్టిన ముడా చైర్మన్‌ను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంతో చరిత్ర గల మచిలీపట్నం నగర అభివృద్ధిలో పోర్టు అభివృద్దిలో ముడ పాత్ర గణనీయమైనదని, చేపట్టిన పదవిని బాధ్యతగా నిర్వర్తించి ఈ ప్రాంత అభివృద్ధి కి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ బందరు పోర్టు కోసం ముడా ద్వారా భూములు సేకరించిన విషయం గుర్తు చేశారు. పోర్టు అభివృద్ధి ద్వారా జిల్లా రూపురేఖలు మారనున్నాయని, జిల్లా అభివృద్ధిలో ముడా ప్రధాన పాత్ర పోషిస్తుందని, ముడా చైర్మన్ కు ప్రత్యేక అభినం దనలు తెలిపారు. కైకలూరు శాసన సభ్యులు మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము, కూటమి పార్టీల రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్లు, డైరెక్టర్లు,పలువురు ప్రజా ప్రతినిదులు ఈ కార్యక్రమంలో పాల్గొని ముడా చైర్మన్ మట్టా ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో కూటమి నాయకుల అండతో ముడా చైర్మన్‌గా పదవికి వన్నెతెచ్చే విదంగా బాద్యతగీ పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని, బందరు పోర్టు అభివృద్ధి ద్వారా జిల్లా అభివృద్దిలో భాగస్వామ్యం అవుతామని అన్నారు. తన పదవి స్వీకార కార్యక్రమానికి హాజరైన మంత్రికి, పలువురు ప్రజా ప్రతినిదులకు, కూటమి పార్టీల నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

'10 నుంచి కృష్ణా తరంగ్'

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని మేల్కొలిపి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు, మనోవికాసం కలిగించేందుకు కృష్ణా తరంగ్ 2024 పేరుతో యూనివర్శిటీ అనుబంధ కళాశాల విద్యార్థులకు ఏటా వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతోందని రెక్టార్, కృష్ణా యూనివర్శిటీ ప్రొఫెసర్ ఎంబీ.బసవేశ్వరరావు, కేబీఎన్ కాలేజీ సెక్రటరీ టీ.శ్రీనివాసులు తెలిపారు. గురువారం కేబీఎన్ కళాశాలలో కృష్ణా తరంగ్ -2024 పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 10,11,12వతేదీల్లో విజయవాడ కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలల్లో పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న అన్ని కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు అన్నారు. మ్యూజిక్స్, డ్యాన్స్, లిటరరీ ఈవెంట్స్, థియేటర్ ఆర్ట్స్, ఫైన్ ఆర్ట్స్, అనే ఐదు విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు కేబీఎన్ కాలేజీ వెబ్ సైట్ కానీ, యూనివర్శిటీ వెబ్ సైట్ లేదా వివరాలకు 9951167965 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని కోరారు. విజేతలను త్వరలో జరగనున్న సౌత్ జోన్ లెవన్ పోటీలకు పంపించడం జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ.కృష్ణవేణి, కృష్ణా తరంగ్ కోకన్వీనర్ డాక్టర్ కే.రామకృష్ణ, హిందూ హైస్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ.నారాయణరావు, పీల్ రమేష్, వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు వైకల్యం అడ్డుకాదు

జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వైకల్యమనేది మనిషికి కాని మనస్సుకు కాదని, ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ అన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా జిల్లా విభిన్న ప్రతిభా వంతుల, వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం నిర్వహించిన క్రీడా పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతుల ముందు వైకల్యం చిన్నబోతుందని, క్రీడల్లో రాణించటం ద్వారా విభిన్న ప్రతిభావంతుల సకలాంగులకు దీటుగా సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులకు సంక్షేమ శాఖ పర్యవేక్షకులు ప్రశాంతి, వార్డెన్ నాగస్వర్ణ, స్టాప్‌నర్సు సులోచనరాణి పాల్గొన్నారు.

రాజశేఖర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - అవనిగడ్డ : అర్చనలు అభిషేకాలు నిర్వహించి స్వామివారిని ప్రత్యేకం గా అలంకరించారు రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాస ఉత్సవాలులో భాగంగా బహుళ త్రయోదశి గురువారాన్ని పురస్కరించుకుని స్వామి వారిని డ్రై ఫ్రూట్స్‌తో విశేషంగా అలంకరించారు.

బాల్యవివాహాలను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర - బంటుమిల్లి : బాల్య వివాహలను నిర్మూలించి ఆడపిల్లల భవిష్యత్తును కాపాడుకుందమంటూ ఐసీడీఎస్ బంటుమిల్లి సెక్టార్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మీ పిలుపునిచ్చారు. నెలరోజులపాటు జరిగే బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని శివారు నాగన్న చెరువు గ్రామపంచాయితీ నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో బాలబాలికలకు ఐసీడీఎస్ అధికారులు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మీ మాట్లాడుతూ బాల్యవివాహలు సాంఘిక దురాచారమని, బాల్యవివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని, వారి కలలకు సాకారం చేయకుండా నిరోధిస్తాయన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు జె ఉషారాణి, ఎన్ కృష్ణ కుమారి, టి ఎ ఎస్ వాణి, మహిళా పోలీస్ షర్మిల, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు దాతలు సాయం

విశాలాంధ్ర - అవనిగడ్డ : శ్రీరామ వెల్ఫర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యాం కిషోర్ నాయుడు పిలుపునిచ్చారు. అవనిగడ్డ శివారు తిప్పపాలెం పాలెం చర్చ్‌లో శ్యాం కిషోర్ నాయుడు సహకారంతో సీతాకాలం దృష్టిలో పెట్టుకుని గురువారం 30 మంది నిరుపేద వృద్దులు కు దుప్పట్లు పంపిణి చేసారు ఆ కార్యక్రమములో పాస్టర్లు విలియం కేరి, సుకుమార్, సొసైటీ సభ్యులు తిప్పపాలెం పెద్దలు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, కృష్ణనగర్ మెయిన్‌రోడ్డు, భవ్య క్యాజిల్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.డి2 రు **డుమావత్ మంత్రు నాయక్ గారి కుమారుడు డుమావత్ రవీంద్ర నాయక్** (సెల్: **9985179469**) అను నేను తెలియజేయునది:-

నా పేరిట మరియు నా భార్య వెంగడ సరిత దేవి ఇరువురి పేరిట జాయింటుగా నల్లపాడు ఎస్ఆర్‌ఓ నందు రిజిష్టరు కాబడిన విక్రయ **దస్తావేజు నెం.12105/2023** నకు లింకు **దస్తావేజు నెం.9801/2023**రు అయివున్నది. మరలా సదరు **ద.నెం.9801/2023 ది.02-11-2023**న సవరణ కాబడి **ద.నెం.12063/2023** రుగా నల్లపాడు ఎస్ఆర్‌ఓ నందు రిజిష్టరు కాబడినది. కాగా, సదరు సవరణ **దస్తావేజు నెం.12063/2023** ఒరిజినల్‌ను **ది.21-11-2024**న బండి ముందు ఇంజిన్ ట్యాంకు కవరులో పెట్టుకుని వెంకట రమణ కాలనీ 3వ లైనులోని జొన్నా శివనాగేశ్వరరావు గారి రియల్ ఎస్టేట్ ఆఫీసుకి వెళ్లి మరలా నేను బైకుపై కలెక్టర్ ఆఫీసు వద్దకు వచ్చి చూసుకొనగా కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

CHANGE OF NAME

I, **ATLURI JAYAMMA** (Old Name), W/o. **Atluri Adinarayana Reddy**, Resident of Door No.1-200/4, Vemavaram Village, Phirangipuram Mandal, Guntur District - 522529, Andhra Pradesh. I have changed my name as **ATLURI JAYAPRADA** (New Name) W/o. **Atluri Adinarayana Reddy**. Hereafter my name is known as **ATLURI JAYAPRADA** (New Name) W/o. **Atluri Adinarayana Reddy**.

CHANGE OF SURNAME

I, **NEMULA KASIM SAHEB** (Old Name), S/o. **Vemula Beebulu Saheb**, Resident of Door No.1-35-104, Nayee Brahmana Colony 3rd Line, Maruthi Nagar, Guntur, Guntur District - 522002, Andhra Pradesh. I have changed my surname as **VEMULA KASIM SAHEB** (New Name) S/o. **Vemula Beebulu Saheb**. Hereafter my surname is known as **VEMULA KASIM SAHEB** (New Name) S/o. **Vemula Beebulu Saheb**.

CHANGE OF SURNAME

I, **JAYAPRAKASH KAMBAMPATY** (Old Name), S/o. **Late Kambampati Jaya Rao**, Resident of Door No.26-44-30/A, 1st Line, Near Mahatma Gandhi College, Venkata Ramana Colony, Guntur, Guntur District - 522006, Andhra Pradesh. I have changed my surname as **JAYA PRAKASH KAMBAMPATI** (New Name) S/o. Late **Kambampati Jaya Rao**. Hereafter my surname is known as **JAYA PRAKASH KAMBAMPATI** (New Name) S/o. **Late Kambampati Jaya Rao**.

CHANGE OF NAME

I, **KURAPATI THARUN MOSES** (Old Name), S/o. **Kurapati Jacob**, Resident of Door No.3-161, Burripalem, Tenali, Guntur District - 522201, Andhra Pradesh. I have changed my name as **KURAPATI THARUN** (New Name) S/o. **Kurapati Jacob**. Hereafter my name is known as **KURAPATI THARUN** (New Name) S/o. **Kurapati Jacob**.

మహాత్మ జ్యోతిరావు పూలేకు కలెక్టర్ నివాళి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సముద్ధరణకు ఆయన చూపిన మార్గం అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ కె. చంద్రశేఖర రావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాదికారత అధికారి జి. రమేష్, సూపరింటెండెంట్ అనంత లక్ష్మీ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

హౌసింగ్ అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ జిల్లాలోని హౌసింగ్ అధికారులు, సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని గృహ నిర్మాణ ప్రగతిపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణం వేగం పెంచాలని, వివిధ నిర్మాణాల దశల్లో స్టేజ్ కన్వర్షన్ పురోగతి సాధించాలని, వారం వారం సమీక్షిస్తున్నప్పటికి ఉయ్యూరు, ఘంట సాల, పెడన వంటి మండలాల్లో పెద్దగా పురోగతి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైప గృహాలు నిర్మించుకున్న లబ్దిదారులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చెల్లింపులపై దృష్టి పెట్టాలని అన్నారు. తాడిగడప, గుడివాడ మున్సిపల్ పరిధిలో ఫోకస్ పెట్టాలని కమిషనర్లను ఆదేశించారు. మచిలీపట్నం మున్సిపల్ పరిధి రూరల్ మండలాల్లో పురోగతి సాధిస్తే జిల్లా వ్యాప్తంగా ప్రగతి ప్రస్ఫుటంగా కనిపిస్తుందన్నారు. ఈ దిశగా కృషి చేయాలని, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ ఏఈ, డిఈల సమన్వయంతో గృహ నిర్మాణ ప్రగతిలో నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ డీకే. బాలాజీ ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి ఎస్. వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనతో రైతులకు ధీమా

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రకృతి వైపరీత్యాలతో పంట దిగుబడి నష్టపోయిన సందర్భంలో రైతుకు భరోసా కల్పించేలా వ్యవసాయ ఆధాయ స్థిరీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యేజన అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం గురువారం కలెక్టర్ జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ, జిల్లా జాయింట్ కమిటీ, సమన్వయ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడిలో నష్టం వాటిల్లితే రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. ఈ పంటల బీమా పథకాన్ని రైతులకు ఖచ్చితంగా వర్తింపజేయటం జరుగుతుందన్నారు. ఈ పథకం వల్ల రైతులు ప్రయోజనం పొందేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం రబీకి అమలుకు కార్యచరణలో భాగంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఈ పథకం అమలుకు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వ్యవహరిస్తోం దని తెలిపారు. జిల్లాలో వరికి గ్రామం ఒక యూనిట్‌గా, మొక్క జొన్నకు మండలం యూనిట్‌గా శనగకు జిల్లా యూనిట్‌గా తీసుకున్నట్లు తెలిపారు. వరి, మొక్కజొన్నకు ఎకరాకు రూ.42వేలు బీమాకి రూ.126 ప్రీమియం, శనగకు రూ.28వేలు బీమాకు రూ.56 ప్రీమియం రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ పథకంలో చేరేందుకు వరికి డిసెంబర్ 31లోగా, మొక్కజొన్న, శనగకు డిసెంబర్ 15వ తేదీ ప్రీమియం చెల్లించాలన్నారు. పంట రుణం తీసుకున్న రైతులకు నేరుగా బ్యాంకులు చెల్లిస్తాయని, రుణం తీసుకోని వారు ప్రీమియాన్ని సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్, సచివాలయాల్లో చెల్లించవచ్చన్నారు. నేషనల్ క్రాప్ ఇన్సూరెన్సు పోర్టల్ ద్వారా నేరుగా వెబ్‌సైట్‌లో, మొబైల్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. రైతులకు అవగాహన పోస్టర్‌తో పాటు ప్రకృతి వ్యవసాయం, పురుగు, తెగుళ్ల యాజ మాన్య దీపికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రగతిశీల రైతులు సాంబశివరావు, ఇన్‌చార్జి వ్యవసాయాధికారి విజయకుమారి, ఉద్యాన అధికారి బాలాజీకుమార్, సీపీవో శ్రీలత, శాస్త్రవేత్త శివప్రసాదరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే

– జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సామాజిక న్యాయం, మహిళా అభ్యున్నతికి పోరాడిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్, జేసీ డా.నిధిమీనా, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురు వారం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశ యాలు నేటి తరానికి స్పూర్తిగా నిలుస్తాయని, ఆయన ఆలోచన లను ఆచరణలో పెట్టటం ద్వారా ఆయనకు ఘన నివాళులర్పించినటేన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుండటానికి కారణం జ్యోతిరావు పూలే ఆలోచనా విధానాలే కారణమన్నారు. పురుషులతో పాటు మహిళలు సమాన హక్కులు పొందేందుకు విద్య ఒక్కటే మార్గమని ఆయన గట్టిగా నమ్మారన్నారు. ఆయన భార్యాకు విద్యను అభ్యసించేలా ప్రోత్సహించటం ద్వారా ఆమె దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు కాగలిగారని గుర్తు చేశారు. కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు బలహీన వర్గాలు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు మార్గ నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి పూలే అన్నారు. కులవ్యవస్థ వల్ల ఏర్పడిన సామాజిక ఆర్థిక అసమాన తలను తిప్పికొట్టేందుకు 1973లో సత్య శోదక్ సమాజ్‌ను స్థాపించినట్లు తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడిచి సామాజిక సేవలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి బాలాజీకుమార్, వ్యవసాయాధికారి విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర కల్పనే లక్ష్యం

– రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర - గూడూరు: రైతు కష్టానికి ప్రతిఫలంగా ధాన్యానికి కనీస మద్దతు ధర అందించడానికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గురువారం మంత్రి కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో కలసి నియోజకవర్గంలోని తరకటూరు, చిట్టిగూడూరు గ్రామాలలో పర్యటించి రైతులతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ధాన్యం రాశులను పరిశీలించి రైతుల ఇబ్బందులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. రైతు నుంచి ప్రతి గింజ కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి సమస్య తలెత్తినా తన దృష్టికి లేదా అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ ను వేగంగా ముందుకు తీసుకువెళు తున్నామని, 24 గంటల లోపే రైతులకు ధాన్యం నగదు వారి ఖాతాలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం అనుకూలమైన నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ జిల్లా వ్యాప్తంగా రైతుకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకోవచ్చన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా గతంలో ఉన్న 17 తేమ శాతం నిబంధనను కొంతమేర సడలించామని, కేవలం ఐదు కేజీల తరుగుతో 24 శాతం వరకు తేమశాతం వెసులుబాటు కల్పించి నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు వాహనాలకు జీపిఎస్ వ్యవస్థ లేకపోయినా లారీలు, ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణాకు అవకాశం కల్పించామని, దీని ద్వారా అవసరం మేరకు జిల్లా పరిధి దాటి కూడా ఆయా వాహనాలను ఉపయోగించు కోవచ్చన్నారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, గుడివాడ ఆర్డీఓ కే స్వాతి, జిల్లా పౌరసర ఫరాల శాఖ అధికారిణి వి పార్వతి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ పద్మ దేవి, స్థానిక నాయకులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

– జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత మండల అధికారులను ఆదేశించారు. నరసరావుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ సమావేశం మందిరంలో గురువారం రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఇతర మంత్రుల కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికై వీఆర్వోలు, క్రింది స్థాయి సిబ్బందికి ఫిర్యాదులు పరిష్కార విషయంలో ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ని నిర్వహించాలని సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారికి సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు, ఇతర అవసరాల నిమిత్తం నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఐదు కిలోమీటర్ల పరిధిలో ప్రభుత్వ భూములను గుర్తించాలని అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిబార్‌లో ర్యాగింగ్ పై అవగాహన

విశాలాంధ్ర-పెదకాకాని : సిబార్ దంత వైద్య కళాశాల గుంటూరులో నూతనంగా చేరిన ప్రథమ సంవత్సరం బీడీఎస్ విద్యార్థులకు ర్యాగింగ్ గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ దంత వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ పి.రేవతి సీనియర్ విద్యార్థులకు ర్యాగింగ్ వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ర్యాగింగ్ వలన కలిగే హానికరమైన ప్రభల గురించి అవగాహన కల్పించారు. డీన్ డాక్టర్ ఎల్.కృష్ణ ప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ టి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ డాక్టర్ బీవీ వెంకట్, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ సేవలుపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఫార్మశీ విద్యార్థులు ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ చేస్తున్న సేవలుపై అవగాహన పెంచుకోవాలని చేబ్రోలు హనుమయ్య ఫార్మశీ కళాశాల ప్రిన్సిపల్, ఇండియన్ జర్నల్ ఆఫ్ ఫార్మశీ ఎడిటర్ డాక్టర్ ఎస్.విద్యాధర పేర్కొన్నారు. స్థానిక అమరావతి రోడ్డులో ఉన్న హిందూ ఫార్మశీ కళాశాలలో 63వ జాతీయ ఫార్మశీ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా డాక్టర్ విద్యాధర మాట్లడుతూ భవిష్యత్‌లో హిందూ ఫార్మశీ కళాశాల అటానమస్ విద్యా సంస్థగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు ఔషధ రంగంలో పరిశోధనలు చేసి నూతన ఔషధాలను కనుగొన్న డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు తదితర శాస్త్రవేత్తలను తెలుసుకోవాలని ఫార్మశీ విద్యార్థులు స్ఫూర్తిని పొందాలన్నారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా సంస్కరణలకు ఆద్యుడు మహాత్మ జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-పొన్నూరు : విద్యా సంస్కరణలకు, స్త్రీల విద్యకు, సంఘ సంస్కరణలకు ఆద్యుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని పొన్నూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ తెలిపారు. పొన్నూరు పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబటి పార్టీ శ్రేణులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

నగరంలో దేవకీ నందన వాసుదేవ చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: విజయవాడలో దేవకీ నందన వాసుదేవ చిత్ర యూనిట్ సందడి చేసింది. తన చిత్రాన్ని విజయవంతం చేసిన అఖిలాంధ్ర ప్రేక్షకులకు హీరో అశోక్ గల్లా కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్న చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు.సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా నూతనంగా నటించిన దేవకీ నందన వాసుదేవ చిత్రం విజయవంతం కావడంతో చిత్రం యాత్రలో భాగంగా బెంజ్ సర్కిల్ లోని ట్రెండ్ సెట్ మాల్ లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. హీరో అశోక్ గల్లా మాట్లాడుతూ సెన్సేషనల్ హిట్ సాధించిన హను మాన్ చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మ అందించిన కథతో దర్శకుడు అర్జున్ జంధ్యాల నిర్మించిన దేవకీ నందన వాసుదేవ చిత్రం అఖిలాంధ్ర ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రంలో థ్రిల్లర్ అంశాలు ప్రేక్షకులకు మధురాను భూతిని కలిగిస్తున్నాయని తెలిపారు. దేవకి నందన వాసుదేవ చిత్రానికి సంబంధించి తాము చేపట్టిన విజయ యాత్రకు ప్రేక్షకుల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తోంద న్నారు. తమ చిత్రానికి తెలుగు రాష్ట్రాల్లో కలెక్షన్స్ విపరీతంగా వస్తున్నాయని అన్నారు. ఈ చిత్రం విజయం తనపై ఎంతో భారం మోపిందని రానున్న చిత్రాలలో మంచి కథలను ఎంపిక చేసుకొని ప్రేక్షకులను అలరించేందుకు తన వంతు ప్రయ త్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు. దర్శకుడు అర్జున్ జంధ్యాల మాట్లా డుతూ దేవకీ నందన వాసుదేవ చిత్రాన్ని తెలుగు హిట్ చేసినందుకు ఆయన తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞ తలు తెలియ జేశారు. చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపేందుకు నేరుగా థియేటర్స్ కి వెళ్లి వారిని కలిసి తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నా మన్నారు. అశోక్ గల్లా నటన చూసి ప్రతి ఒక్కరూ అద్భుతంగా ఉందని కొనియాడటం సంతోషంగా ఉందన్నారు. కాగా తొలుత గురునానక్ కాలనీలోని సూపర్ స్టార్ కృష్ణ విగ్రహానికి అశోక్ గల్లా పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనం తరం అభిమానులతో కలిసి బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.

మత్స్యకారుల ప్రతినిధికి రాజ్యసభ సభ్యత్వం కల్పించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : డిసెంబరు 20న జరుగనున్న రాజ్యసభ ఎన్నికలలో మత్స్యకారుల ప్రతినిధికి రాజ్యసభ సభ్యత్వం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవ సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన అవనిగడ్డలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ దీర్ఘ కాలం నుంచి పార్లమెంటులో అపరిష్కృతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మత్స్యకారుల సమస్యలు పరిష్కరించుకోవడానికి వీలుగా మత్స్య కారుల ప్రతినిధిని ఒక స్థానానికి ఎంపిక చెయ్యాలని లకనం కోరారు. నలభై లక్షల మంది మత్స్యకారులు ఉండగా ఒకరికి కూడ పార్ల మెంటులో గాని, రాజ్యసభలో గాని సభ్యత్వం లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

బాల్ వివాహ ముక్త్ భారత్' ప్రచారానికి భారీమద్దతు

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : భారత ప్రభుత్వం యొక్క బాల్ వివాహ ముక్త్ భారత్ ప్రచారానికి తమ అఖండ మద్దతును తెలియజేస్తూ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జెఆర్‌సి) కూటమి నిర్వ హించిన కార్యక్రమాలలో పాల్గొనడానికి వేలది మంది ప్రజలు ఆంధ్ర ప్రదేశ్ అంతటా వీధులు, పాఠశాలలు, రోడ్లు మరియు మార్కెట్‌లలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని 2350 గ్రామాల్లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు, క్యాండిల్ లైట్‌లు, రోడ్‌షోలు జరిగాయి. ఒక సామాజిక ప్రయోజనం కోసం అపూర్వమైన సంఘీభావ ప్రదర్శనలో, పోలీసు స్టేషన్లు, కోర్టు గదులు, పంచాయితీ సభ్యులు, నాయకులు, పాఠశాల పిల్లలు, ఉపాధ్యాయులు, పిల్లలు బాల్య వివాహాల నుండి బయటపడినవారు బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతిజ్ఞ చేశారు. దేశంలోని 400 జిల్లాల్లో 250కి పైగా ఎన్‌జీవోల భాగస్వాములను కలిగి ఉన్న జెఆర్‌సి కూటమి బాల్య వివాహాలను నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో స్థానిక పరిపాలనతో కలిసి పని చేస్తోంది. జెఆర్‌సి భాగస్వాములు చట్టపరమైన జోక్యాల ద్వారా భారతదేశం అంతటా ఇప్పటికే చాలా చోట్ల బాల్య వివాహాలను నిరోధించామన్నారు.కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి బాల వివాహ ముక్త్ భారత్ ప్రచారాన్ని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభించారు. బాల్య వివాహాలను అంతం చేసే బాధ్యతను తోటి పౌరులకు అందించాలని పిలుపునిచ్చారు. దేశంలోని అన్ని గ్రామ పంచాయతీలు మరియు పాఠశాలల్లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఆమె ప్రతిజ్ఞ చేయించారు ప్రచారం 25 కోట్ల మందికి చేరువయ్యే అవకాశం ఉందన్నారు. బాల్య వివాహాలను నివేదించడం కోసం జాతీయ పోర్టల్‌ను కూడా ఆవిష్కరించారు.

వైభవంగా స్వామి అభిషేకం, ఆరట్టు ఉత్సవాలు

విశాలాంధ్ర- అవనిగడ్డ : అవనిగడ్డ నలుదిక్కులా అయ్యప్ప స్వామి శరణ ఘోషతో మారుమోగింది కూరాళ్ల ఆదినారాయణ కుమారుడు బదిరి నారా యణ 18 వ యేటా అయ్యప్పస్వామి వారి మాల ధరించి యాత్ర చేయు సందర్భంగా గురువారం గణపతి హోమం స్వామి వారికీ నవ విధ అభిషేకాలు నిర్వహించి స్వామి వారికి చందనం తో పట్టు వేసి ఆరటు ఉత్సవం నిర్వహించారు. తిరుపతి కి చెందిన చంద్ర మౌళి గురు స్వామి వారి ఆధ్వర్యంలో కోడూరు అయ్యప్ప స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకులు కొమ్మూరి శ్రీను శిష్య బృందం నేతృత్వంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు గణపతి హోమం నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడం తో స్వామి వారికి కనకాభిషేకం చేసారు అయ్యప్ప స్వాములు 18 వ యాత్ర పురస్కరిం చుకొని గ్రామం లోని ఆలయం, శబరిమల సన్నిదానంలో కొబ్బరి మొక్క నాటే ఆనవాయితీలో భాగంగా లక్ష్మి నారాయణ స్వామి వారి దేవస్థాన ఆల యంలో కొబ్బరి మొక్క నాటారు అనంతరం చందనం పట్టు లో వున్నా స్వామి వారిని తల పై పెట్టుకుని స్వామి వారి శరణ ఘోష చెప్పుకుంటూ రంగులు చళ్ళుకుని కోయ వేషాలు వేసుకుని కొత్తపేట వద్ద నున్న కృష్ణా నది వరకు పేటతుల్లి ఆడుతూ ఆరట్టు ఉత్సవం నిర్వహించారు చందనం పట్టుతో స్వామి వారిని కృష్ణా నది లో పుణ్య స్నానాలు ఆచరించి శరణఘోష చెప్పుకుంటూ స్వగృహానికి తిరిగి రాగమాల ధరించిన స్వాములు, భక్తులకు బద్రీ స్వామి ఇంటి వద్ద సద్ది ఏర్పాటు చేసారు మొత్తం మీద అయ్యప్ప స్వామి వారికి నిర్వహించిన స్వామియే శరణమయ్యప్ప అంటూ స్వాములు చేసిన నినాదాలు తో శరణ ఘోషతో అవనిగడ్డ దద్దరిల్లింది.

సీజన్ మారుతున్న వేళ కాలిఫోర్నియా ఆల్మండ్స్‌తో రోగనిరోధక శక్తి బలోపేతం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కాలానుగుణ మార్పుల నేపథ్యంలో, రోగనిరోధక శక్తిని ప్రభావవంతంగా మెరుగు పరుచుకోవటానికి పోషకాహార నిపుణులు రితికా సమద్దర్ మీ దినచర్యలో పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను చేర్చుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. అటువంటి సూపర్‌ఫుడ్‌లలో ఒకటి కాలిఫోర్నియా బాదం. వైవిధ్యమైనప్పటికీ, సంపూర్ణమైన ఆహారంగా బాదం పోషకాహారం యొక్క పవర్‌హౌస్‌గా నిలుస్తుంది. కాలిఫోర్నియా బాదంలో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి 15 ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బాదంపప్పును సహజంగా రోగనిరోధక శక్తిని పెంచడానికి ఒక ముఖ్యమైన ఆహారంగా గుర్తించింది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ భారతీయుల కోసం ఆహార మార్గదర్శకాలు బాదంపప్పును మంచి ఆరోగ్యం కోసం ప్రతిరోజూ తినగలిగే పోషకమైన గింజగా గుర్తించాయి.

తెలుగు రాష్ట్రాల్లో గత ఐదేళ్లలో రూ. 3,330 కోట్ల పైచిలుకు క్లెయిమ్‌లను చెల్లించిన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారత్‌లో అతి పెద్ద స్టాండెలోన్ రిటైల్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ అయిన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్, దాదాపు 100 శాఖలు, 76 వేల మంది పైగా ఏజెంట్లు, 8.17 లక్షల మందికి కవరేజీ, 1,350 మంది ఉద్యోగులతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది. వివిధ వర్గాలకు సమగ్రమైన, ఆరోగ్య సంరక్షణ సొల్యూషన్స్‌ను అందించాలన్న లక్ష్యంపై గల నిబద్ధతకు నిదర్శనంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కంపెనీ గత ఐదేళ్లలో రూ. 3,330 కోట్ల పైగా క్లెయిమ్‌లను చెల్లించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వచ్చే నాలుగు సంవత్సరాల్లో తమ వ్యాపారాన్ని రెట్టింపు చేసుకోవాలని కంపెనీ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వైవిధ్యమైన ఆరోగ్య సంరక్షణ అవసరాలకు అనుగుణంగా సమగ్రమైన, సరళమైన బీమా సొల్యూషన్స్‌ను స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అందిస్తోందని సంస్థ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ సనత్ కుమార్ పేర్కొన్నారు.

నేడు ఘంటసాల జయంతి

విశాలాంధ్ర విజయవాడ : ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, ఆదిలీలా ఫౌండేషన్, న్యూఢిల్లీ సంయుక్త ఆధ్వర్యంలో గంధర్వ గాయకుడు ఘంటసాల 102 వ జయంతి సందర్భంగా పదేళ్ల నవ్యాంధ్ర రాష్ట్ర సాంస్కృతిక చైతన్య ప్రచారం, సినీ సంగీత విభావరి కార్యక్రమాలు ఈనెల 29వ తేదీ శుక్రవారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై జరుగుతాయని చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కోట వేంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి చింతకాయల చిట్టిబాబులు సంయుక్తంగా తెలిపారు. మూడు రోజుల కార్యక్రమాలు ఈ నెల 29వ తేదీ సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం కళావేదిక పై, 30వ తేదీ ఉదయం 10 గంటలకు తుళ్లూరులోని ఆర్టీసి బస్ స్టాండ్ సెంటర్లో, ఒకటవ తేదీ సాయ ంత్రం హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై సయ్యద్ రహంతుల్లాచే ఘంటసాల గానావధానం కూడా ఉంటుందని తెలిపారు.

ది రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి గోవన్ క్లాసిక్ 350

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మిడ్-సైకిల్ మోటార్‌సైకిల్ విభాగం లో (250-750 సిసి) గ్లోబల్ లీడర్ అయిన రాయల్ ఎన్‌ఫీల్డ్, ఏడవ దశాబ్దం, 80లలో ఐకానిక్ గోవా మోటో కల్చర్ నుంచి పొందిన ప్రేరణతో, గోవన్ క్లాసిక్ 350ని విడుదల చేసింది. బొబ్బర్ నుంచి పొందిన స్ఫూర్తితో తయారైన మోటారుసైకిల్‌గా, సంప్రదాయానికి అతీతంగా, స్వేచ్ఛాయుతమైన జీవనశైలిని జరుపుకుంటోంది. గోవన్ క్లాసిక్ 350 అనేది భారతదేశపు ప్రత్యేకమైన గోవా మోటో కల్చర్‌ను రూపొందించిన స్వీయ వ్యక్తీకరణ కాలిడో స్కోప్‌కు అనుకరణ. ఇది ఏడవ దశకం నుంచి ఎనిమిదవ దశకాలలో గోవా లో ఉద్భవించిన ఫ్రీ వీలింగ్ కౌంటర్ కల్చర్ బిడ్డ ఫోర్ స్ట్రోక్.. ఎండలో మెరిసి పోయే హిప్పీ యంత్రం. ఇది ఎల్లప్పుడూ స్వీయ ఆవిష్కరణ, స్వీయ విముక్తి మార్గంలో ఉంటుంది.

టీడీపీ సభ్యత్వ నమోదు



విశాలాంధ్ర-పమిడిముక్కల: జిల్లా యంఇఎఫ్ సీనియర్ నాయ కుడు రావెళ్ళ వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చారు. గురువారం కృష్ణాపురం లో తెదేపా గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు కొండవీటి సుబ్బారావు కార్యకర్తలు 15మంది కి సభ్యత్వ ఇచ్చారు.ఈ సందర్భంగా రావెళ్ళ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకోవడం వల్ల ప్రమాద భీమా ఐదు లక్షలు సభ్యులకు ప్రభుత్వ పథకాలలో ప్రాముఖ్యత ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండవీటి క్రాంతి బాబు యం.చిరంజీవి కె.మహేష కె.కుమారి తదితరులు పాల్గొన్నారు.

షారోన్ అంతర్జాతీయ అవార్డు నాబాధ్యతను పెంచింది

విశాలాంధ్ర- తెనాలి : కెనడా దేశానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవకురాలు షారోన్ పేరిట షారోన్ అంతర్జాతీయ అవార్డును తీసుకోవడం వలన డాక్టర్‌గా సేవాగుణాన్ని మెరుగు పరచుకునే బాధ్యతను పెంచాయిన అవార్డు గ్రహీత డా.యశోధర పువ్వాడ అన్నారు. బుర్రిపాలెం రోడ్డులోని డాక్టర్ ఎస్ సమావేశపు హాల్లో గురువారం జరిగిన షారోన్ అంతర్జాతీయ అవార్డు ప్రధానోత్సవ వేడుకలు పెన్నీ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ ప్రదీప్ దోనేపూడి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సినీ దర్శకుడు, పెన్నీ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దిలీప్‌రాజా అధ్యక్షత వహించారు. ఆఫ్రికా దేశాల్లోని ఘన, పెరులో మహత్తరమైన సేవలందించిన షారోన్ పేరిట అవార్డు అందుకోవడం పూర్వజన్మ సుకృతమని డాక్టర్ యశోధర చెప్పారు. పేద ప్రజలకు సేవలందిస్తూ డాక్టర్‌గా ముందుకు కొనసాగుతానని ఆమె ప్రకటించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెనాలి అధ్యక్షులు డాక్టర్ కావూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ మనిషి మరణించినా ప్రజల గుండెల్లో బ్రతికి వుండాలంటే సేవా దృక్పథం ప్రధానమన్నారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హెలెన్ నిర్మల, అంబేద్కర్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ గుజ్జర్లమూడి కృపాచారి, ఇన్‌కంటాక్స్ మాజీ డిప్యూటీ కమిషనర్ మధుబాబు, గాంధీ ఆశ్రమం నిర్వాహకులు రామలింగాచారి, రోటరీ జోనల్ ఛైర్మన్ ఈదర పూర్ణచంద్, సినీదర్శకుడు శ్రీనివాస్ యాదవ్, సినీనటులు కుమారి, విజయభాస్కర్, బెల్లంకొండ వెంకట్, గ్యాస్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు రమణ తదితరులు డాక్టర్ యశోధరను దుశ్శాలువాలతో సత్కరించి అభినందించారు.